Happy Work Anniversary. 1 St Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

సంపుటి : 3 సంచిక : 106 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 21 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 106 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Tuesday 21 April 2026 PAGES : 8 PRICE : 3/-


## ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 21)

ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ▶మిగతా 2లో

## సుప్రీంకోర్టు తీర్పు ఎఫెక్ట్.. రిఫండ్‌లు ప్రారంభించిన ట్రంప్ సర్కార్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 21)

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో సుంకాల తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి దిగుమతిదారులు, ▶మిగతా 2లో

## త్వరలో విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం: మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)

రాష్ట్రంలో త్వరలో విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని.. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గత సర్కారు ట్రూఅప్ ఛార్జీలు పెంచి ప్రజలను దోచుకోగా.. కూటమి ప్రభుత్వం వచ్చాక ట్రూడౌన్ చేశామన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా ▶మిగతా 2లో

# డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

## కోయంబత్తూరులో సీఎం చంద్రబాబు



- కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్
- మహిళా, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్‌పై ఆగ్రహం
- ఇండియా కూటమి చర్యల వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయని విమర్శ
- గతంలో ప్రగతిశీల రాష్ట్రమైన తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని వ్యాఖ్య
- తెలుగు గంగ తరహాలోనే గంగా-కావేరి నదుల అనుసంధానం జరగాలని ఆకాంక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)

మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను ఓడించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరులో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ బిల్లులను తీసుకొస్తే, కేవలం సంకుచిత రాజకీయాల కోసం డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వాటిని అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే పార్టీలు మహిళలకు తీరని ద్రోహం చేశాయి. ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాల్సి వచ్చిందో డీఎంకే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ నిర్ణయంతో ఇండియా కూటమి ఓడించింది ఎన్డీఏను కాదు, దేశంలోని మహిళలను. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల ఆకాంక్షలను

4

## 'నారీశక్తి-2023' చట్టాన్ని అమలు చేయాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రధాని మోదీకి ఉన్నట్లయితే 'నారీ శక్తి వందన అధినీయం-2023' చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. పునర్విభజనతో సంబంధం లేకుండా 543 పార్లమెంట్ స్థానాలకు మహిళా రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఆమె అన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆదివారం ఓ ప్రకటనలో షర్మిల పేర్కొన్నారు. 'నియోజకవర్గాల పునర్విభజన శాస్త్రీయంగా జరగాలి. 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలి. కులగణన ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల జనాభా సంఖ్య తేల్చాలి. కులాల ఆధారంగా పునర్విభజనలో రిజర్వేషన్లు పాటించాలి. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి న్యాయం చేయాలి. చిన్న రాష్ట్రాల వాదనలు పరిగణనలోకి తీసుకుని ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలి. 2029 ఎన్నికల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలి. శాశ్వత అధికారం కోసం రాజ్యాంగాన్ని ▶మిగతా 2లో

## మీ నాయకత్వం దేశానికే ఆదర్శం..

### చంద్రబాబుకు బాలకృష్ణ పుట్టినరోజు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాజకీయ, సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హిందూపురం ఎమ్మెల్యే, ఆయన వియ్యంకుడు అయిన నందమూరి బాలకృష్ణ సోషల్ మీడియా వేదికగా చంద్రబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు నాయకత్వ పటిమను బాలకృష్ణ ప్రత్యేకంగా ప్రశంసించారు. "దూరదృష్టి, దృఢ సంకల్పం, అభివృద్ధి పట్ల అంకితభావం.. ఇవే మీ నాయకత్వానికి ప్రతీక. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మీరు చేస్తున్న నిరంతర కృషి ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోంది" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న చంద్రబాబు విజన్ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని ▶మిగతా 2లో

## అల్లర్లు సృష్టించేందుకే రాష్ట్రానికి జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)



రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకే జగన్ బెంగుళూరు ప్యాలెస్ నుంచి అప్పుడప్పుడు రాష్ట్రానికి వస్తారని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి విమర్శించారు. ఆదివారమిక్కడ ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నివాసం బెంగుళూరు, దోపిడీకి ఆంధ్రా అన్నట్లు వైకాపా అధినేత వ్యవహారం ఉందన్నారు. అలాంటి వ్యక్తి మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నివిధాలా నాశనమైపోతుందని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పెట్టుబడులు వెనక్కి పోయాయని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నమ్మకం పెరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాజధాని అమరావతిని సెల్ఫ్ ఫైనాన్సింగ్ క్యాపిటల్‌గా అభివర్ణించారు. అధికారం కోసం సొంత బాబాయిని హత్య చేయించి, కప్పిపుచ్చుకునేందుకు జగన్ తిప్పలు పడుతున్నారని గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆరోపించారు. పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే ఆయన లక్ష్యమన్నారు.

## అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

అమెరికా వైరుధ్యపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శ

ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేయడమే ఇందుకు నిదర్శనమన్న ఇరాన్

అమెరికాపై నమ్మకం లోపించిందని, జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత అని స్పష్టం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 21)

అమెరికాతో జరగాల్సిన తదుపరి దశ చర్చల్లో పాల్గొనడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ సోమవారం స్పష్టం చేసింది. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత చర్యలు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ వైఖరి తీసుకున్నట్లు తెలిపింది. టెహ్రాన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ ▶మిగతా 2లో

## కేరళలో జనసేన విస్తరణకు చర్యలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)

దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో జనసేన పార్టీని విస్తరించాలనే అభ్యర్థనలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఆయా రాష్ట్రాల్లో పర్యటించి పార్టీ విస్తరణకు అవసరమైన ప్రయత్నాలు చేస్తామని ఎమ్మెల్సీ కె.నాగబాబు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్‌లు తెలిపారు. ▶మిగతా 2లో

## భారత రాజకీయాల్లో చంద్రబాబు సూపర్ స్టార్: బుద్దా వెంకన్న



తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు చంద్రబాబు అన్న బుద్దా వెంకన్న

ఏ నాయకుడికి లేనంత క్రేజ్ చంద్రబాబుకు ఉందని కితాబు

జాతీయ స్థాయిలో పెద్ద పదవులు వద్దని రాష్ట్రానికి సేవ చేస్తున్నారని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)

ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడని, భారత రాజకీయాల్లో ఆయన ఒక 'సూపర్ స్టార్' అని కొనియాడారు. దేశంలో మరే నాయకుడికి లేనంత క్రేజ్ చంద్రబాబుకు ఉందన్న ఆయన.. బాబు ఒక వ్యక్తి కాదు, ఒక సామూహిక శక్తి అని అభివర్ణించారు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ... నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా ఉన్న అరుదైన చరిత్ర ఆయనకే దక్కిందని వెంకన్న పేర్కొన్నారు. కేవలం తెలుగు జాతిపై ఉన్న మమకారంతోనే, జాతీయ స్థాయిలో ఎన్నో పెద్ద పదవులు వచ్చే అవకాశం ఉన్నా వాటన్నింటినీ పక్కనపెట్టి ఇక్కడే సేవ చేస్తున్నారని వెల్లడించారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య నారా భువనేశ్వరి రూ. 76 లక్షలను అన్న క్యాంటీన్లకు విరాళంగా ఇచ్చారని తెలిపారు. పేదల ఆకలి తీర్చే ఈ మహత్కార్యానికి ఇంత భారీ మొత్తాన్ని విరాళంగా ఇవ్వడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## చాలాకాలంగా వేధిస్తున్న సమస్య..

### పవన్‌కు జరిగిన సర్జరీ ఇదే!

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 21)



పది రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన

చాలా ఏళ్లుగా సైనస్, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం నాడు శస్త్రచికిత్స జరిగింది. అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ముక్కుకు సంబంధించిన ▶మిగతా 2లో

**మొదటి పేజీ తరువాయి**

## డీఎంకే నిర్ణయంతో
# దక్షిణాదికి తీరని నష్టం

ఈ పార్టీలు ఎందుకు గుర్తించడం లేదు?" అని ప్రశ్నించారు. మహిళల కోసం తాను చాలా కాలంగా పోరాడుతున్నానని, 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లు అమలు కావాలని ప్రధాని మోదీ భావించారని గుర్తు చేశారు. డీ-లిమిటేషన్ బిల్లు ప్రాముఖ్యతను వివరిస్తూ.. "కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లు వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు గణనీయంగా పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మెరుగయ్యేదని ఆయన వివరించారు. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే డీఎంకే ఎందుకు అడ్డుకుంది? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా? డీఎంకే తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి" అని చంద్రబాబు అన్నారు. 2027 సెన్సస్ ప్రకారం డీ-లిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వ పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ప్రగతిశీల రాష్ట్రంగా ఉన్న తమిళనాడు, ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు తమిళనాడుకు తాగునీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టామని గుర్తుచేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే దేశవ్యాప్తంగా నీటి కొరత తీరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శక విధానాలతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.

## ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం

ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

## మీ నాయకత్వం దేశానికే ఆదర్శం..

బాలకృష్ణ కొనియాడారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. చంద్రబాబుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇదే ఉత్సాహంతో ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని బాలకృష్ణ ఆకాంక్షించారు.

## కేరళలో జనసేన విస్తరణకు చర్యలు

కేరళలో జనసేన విస్తరణ చర్యల్లో భాగంగా తిరువనంతపురంలో ఆ రాష్ట్ర నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. భవిష్యత్తులో కేరళలో జనసేన పార్టీ బలోపేతానికి చేపట్టబోయే చర్యలు, సమాలోచనలను వారితో పంచుకున్నారు. పవన్‌కల్యాణ్ భావజాలం భాషలకు, ప్రాంతాలకు అతీతమని, జనసేనకు జాతీయ స్థాయిలో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోకుల రవీంద్రరెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**200 మంది జనసేనలో చేరిక**

కేరళలోని అట్టింగల్ నియోజకవర్గం నుంచి కె.డాన్సీలన్, పి.రామ్‌సాగర్, తిరువనంతపురం నుంచి ఎస్‌కే దిలీప్‌కుమార్, కొచ్చి నుంచి ఎంకే అంబేడ్కర్, త్రిశూర్, ములప్పురం, వయనాడ్, ఎర్నాకుళం తదితర నియోజకవర్గాల నుంచి దాదాపు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్సీ కె.నాగబాబు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్‌లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నేషనల్ లేబర్ పార్టీ, రాష్ట్రీయ లోక్‌దళ్, అల్ ఇండియా ముస్లిం లీగ్, కాంగ్రెస్ తదితర పార్టీలను వీడిన వీరు జనసేనలో చేరారు.

## చాలాకాలంగా వేధిస్తున్న సమస్య..

'ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ'ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్య వర్గాలు తెలిపాయి. అయితే, వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. పవన్ చాలా కాలంగా దీర్ఘకాలిక సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. మందులతో తగ్గకపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎండోస్కోప్ ద్వారా నిర్వహించే ఈ సర్జరీలో సైనస్ మార్గాల్లో అడ్డంకులుగా ఉన్న పాలిప్స్‌ను, వాపును తొలగిస్తారు. భవిష్యత్తులో శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ సర్జరీ దోహదపడుతుంది. సర్జరీ అనంతరం వారం రోజుల పాటు బరువులు ఎత్తడం, ముక్కును గట్టిగా చీదడం వంటివి చేయకూడదని వైద్యులు సూచించారు. గత కొన్నేళ్లుగా పవన్ సైనస్, ఆస్తమా, నడుం నొప్పితో పాటు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చాక పని ఒత్తిడి, దీక్షల కారణంగా ఆయన ఆరోగ్యంపై సరైన శ్రద్ధ పెట్టడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2018, 2024 సంవత్సరాల్లో తిరుమలకు నడకమార్గంలో వెళ్లినప్పుడు కూడా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు సర్జరీ జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని పార్టీ శ్రేణులు, అభిమానులు కోరుకుంటున్నారు.

## అమెరికాను నమ్మలేం.. రెండో విడత చర్చలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు: ఇరాన్

బాఘేయి ఈ విషయాలు వెల్లడించారు. "తదుపరి చర్చల గురించి మేము ఇంకా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు. దౌత్య మార్గాన్ని అనుసరిస్తున్నామని చెబుతూనే అమెరికా ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కాల్పుల విరమణ ఒప్పందం ప్రారంభం నుంచే అమెరికా నుంచి తమకు వ్యతిరేకత, ఫిర్యాదులు ఎదురయ్యాయని బాఘేయి పేర్కొన్నారు. తాజాగా ఆదివారం రాత్రి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ వాణిజ్య నౌకపై అమెరికా దాడి చేసిందని, ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, దురాక్రమణ చర్య అని ఆరోపించారు. అయితే, అమెరికా దిగ్బంధనాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇరాన్ కార్గో షిప్‌ను అడ్డగించి, స్వాధీనం చేసుకున్నామని ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా చర్యల్లోని ఈ అస్థిరత, చర్చల ప్రక్రియపై తమకున్న అపనమ్మకాన్ని మరింత పెంచుతోందని బాఘేయి అన్నారు. గతంలో అమెరికా రెండుసార్లు దౌత్యానికి ద్రోహం చేసిందని, తమ సార్వభౌమత్వంపై దాడి చేసిందని గుర్తుచేశారు. ఈ అనుభవాలను విస్మరించలేమని, జాతీయ ప్రయోజనాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతే భవిష్యత్ మార్గంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కాగా, రేపు (ఏప్రిల్ 21) పాకిస్థాన్ రాజజధాని ఇస్లామాబాద్ లో చర్చలు ఉంటాయని ట్రంప్ చెబుతున్న నేపథ్యంలో, ఇరాన్ తాజా ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## సుప్రీంకోర్టు తీర్పు ఎఫెక్ట్.. రిఫండ్‌లు ప్రారంభించిన ట్రంప్ సర్కారు

వారి బ్రోకర్లు క్లెయిమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది. గతేడాది ట్రంప్ వివిధ దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. క్లెయిమ్ ఆమోదం పొందిన తర్వాత సుమారు 60 నుంచి 90 రోజుల్లో డబ్బు తిరిగి రానుంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను వినియోగదారులకు పంచాల్సిన అవసరం లేదు. అయితే, ఫెడ్‌ఎక్స్ వంటి కొన్ని సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు ఈ ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని వెల్లడించడం గమనార్హం.

## త్వరలో విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం మంత్రి గొట్టిపాటి

రాజమహేంద్రవరంలో రూ.150 కోట్లతో విద్యుత్ భూగర్భ కేబుళ్ల వ్యవస్థ ఏర్పాటు పనులను మంత్రి ప్రారంభించారు. పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు.

## 'నారీశక్తి-2023' చట్టాన్ని అమలు చేయాలి

మార్చే కుతంత్రాన్ని అడ్డుకోవడంలో విపక్షం విజయం సాధిస్తే.. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు మహిళలను అడ్డుపెట్టి మోదీ మాట్లాడటం సిగ్గుచేటు. అధికారిక గణాంకాలు లేకుండా 2029 ఎన్నికల్లోపు భాజపా లాభం కోసం రాష్ట్రాల సమైక్యతను దెబ్బ తీయాలని చూస్తే.. విపక్షం ప్రతిసారి ఇలాంటి గుణపాఠమే చెబుతుంది' అని షర్మిల పేర్కొన్నారు.

## పాత సింగరభట్లపాలెంలో పోషణ పక్వాడ అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 20)

మండలంలోని పాత సింగరభట్ల పాలెం గ్రామంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో పోషణ పక్వాడా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లి గర్భధారణ నుండి బిడ్డకు రెండు సంవత్సరాల కాలయావధిని స్వర్ణమ దశ మొదటి వెయ్యి రోజులు ఈ దశ తల్లి బిడ్డ ఆరోగ్యానికి అత్యంత కీలకమైనదని తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు మంచి అలవాట్లు పౌష్టికాహారం డాక్టర్ సూచించిన ఐరన్ క్యాల్షియం టాబ్లెట్స్ హెల్త్ చెకప్ హాస్పిటల్ డెలివరీ ముర్రుపాలు నవజాత సంరక్షణ, ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు, ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు బిడ్డకు అదనపు ఆహారం కొనసాగించాలని తెలిపారు. పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు శశికళ, కావ్య, సంపూర్ణ, సోనీ, కే నాగలక్ష్మి, సుజాత, లక్ష్మి, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 27 డివిజన్ సీతారాంపురం నందు. డివిజన్ కన్వీనర్ పప్పు శ్రీను ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వినాయక స్వామి గుడి నందు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవ అందించాలని పూజలు నిర్వహించి తదుపరి కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్భంగా డివిజన్లోని సానిటరీ వర్కర్స్ కి పండ్లు పంపిణీ. చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు చెరుకూరి అంజమ్మ పార్టీ అబ్జర్వర్ గా రావడం ఆమెకు సన్మానం నిర్వహించారు. క్లస్టర్ పాలూరి వెంకటేశ్వర్ రెడ్డి.. డివిజన్. కన్వీనర్ డైరెక్టర్ పప్పు శ్రీనివాసరావు 182 బూతు కన్వీనర్ వాకాటి వెంకటేష్, నారాయణ శివ. ఇత్తడి ప్రభు కుమార్ యూనిట్ కో కన్వీనర్ పొట్టేళ్ల. కూరపాటి లక్ష్మణ్ సుబ్రహ్మణ్యం, ఖూరా సభ్యులు సిద్దయ్య. అల్లా బక్షు, కరిముల్లా తన్నీరు ప్రసాదు, నక్క ప్రసాద్, కుడుముల ఇశ్రాయేలు, మునీ,మాధవ,టి. హేమంత్, వి ప్రభాకర్, ఇశ్రాయేలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 15వ డివిజన్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు 15వ డివిజన్ నందు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్థానికులకు స్వీట్స్ పంపింణి చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, అబ్జెరవర్స్ పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, మేరీ రత్నకుమారి, క్లస్టర్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, బూత్ ఇంచార్జ్‌లు అరుణ, మహేష్, శివ, మల్లికార్జునరావు, పూర్ణచంద్రరావు, జగదీష్, పోతురాజు, నగర టౌన్ కమిటీ సెక్రటరీ యాలటూరి రవి, బీసీ సెల్ నాయకులు వేణు, సీనియర్ నాయకులు హగ్గయ రాజ్, సుబ్బారెడ్డి, అంజమ్మ, శైలజ, పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు మెయిన్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు రాచగల్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తాయని తెలియజేశారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి వ్యవసాయం మరియు యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

### అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

### సీమాంక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 20)



గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు సోమవారంతో అత్యంత ఘనంగా ముగిశాయి. అగ్నిమాపక ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో గత వారం రోజులుగా బద్వేల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, అపార్ట్మెంట్, పెట్రోల్ బంక్, తెలుగంగ కాలనీ మరియు ప్రభుత్వ హాస్పిటల్, బాలుర ఉన్నత పాఠశాల అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ ముగింపు కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు. "వైద్యులు ఆసుపత్రిలో ప్రాణాలు కాపాడితే, అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి ప్రమాదాల్లో ఉన్నవారిని కాపాడతారన్నారు, సమాజంలో వీరి సేవలు అత్యంత కీలకమైనవి. విపత్తు సమయాల్లో క్షణాల్లో స్పందించి, ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని నివారించడంలో వీరి పాత్ర అద్భుతమని కొనియాడారు. వారం రోజుల పాటు ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడం సంతోషకరమని, ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎండనక, వాననక 24 గంటలు విధి నిర్వహణలో ఉంటూ ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది చేసిన మాక్ డ్రిల్ (ప్రమాద నివారణ ప్రదర్శనలు) అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక అగ్నిమాపక కేంద్రంలో చుట్టుపక్కన ప్రజలకు నాగభూషణం డిగ్రీ కళాశాల ఎన్సిసి స్టూడెంట్స్ తో సమావేశం నిర్వహించి అగ్ని ప్రమాదాల పరికరాల గురించి అగ్నిమాపక సేవలు గురించి అవగాహన కల్పించి అగ్ని ప్రమాదాలు కరపత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది చెన్నయ్య, ప్రభాకర్‌రావు, బాబురెడ్డి, శ్రీనివాసులు, పాములేటి నాయక్, బాలయ్య, రాజు, రాజశేఖర్, స్థానిక ప్రజలు, పలువురు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.









ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

21.04.26 మంగళవారం


## అర్హులైన 198 మందికి అక్రిడేషన్ కార్డులు మంజూరు

జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 20)

జిల్లాలో పని చేస్తున్న అర్హులైన పాత్రికేయులకు నిబంధనల మేరకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ పి రాజాబాబు చెప్పారు. కలెక్టరేట్లో సోమవారం ఆయన అధ్యక్షతన రెండవ విడత జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం జరిగింది. అక్రిడేషన్ల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 84లోని నిబంధనలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ రమేష్ ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన 198 మంది పాత్రికేయులకు రెండో విడతలో అక్రిడేషన్లు మంజూరు (తరువాయి 4లో...)

# అమరావతి అనేది అవినీతిమయం

రాజధాని అమరావతిని నిర్మించే స్థాయిలో ఏపీ ఉందా

అమరావతి పేరుతో పచ్చ మీడియాకి దోచిపెడుతున్నారు

జగన్ అద్భుతమైన ఆలోచనకు రూపం మావిగన్

టిడిపి నాయకులకు మావిగన్ అంటే బూతులా వినిపిస్తుంది

ఇప్పటికే అమరావతి పేరుతో రూ.75 వేల కోట్లు అప్పు తెచ్చారు

అన్నా క్యాంటీన్లకు మేము వ్యతిరేకం

ప్రజల పై భారాలు వేయటంలోనే సంపద సృష్టి

కూటమి ప్రభుత్వం పై మాజీ రాష్ట్ర మంత్రి, వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఫైర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

అమరావతి అంతా అవినీతి మయమని మాజీ రాష్ట్ర మంత్రి, వైసిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు విమర్శించారు. వైసిపి ప్రచార కమిటీ జోన్ 4 సమావేశం ఒంగోలు లోని జిల్లా వైసీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబటి రాంబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీ రాజధాని అమరావతిని నిర్మించే స్థాయి ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. అందుకే అతి తక్కువ ఖర్చుతో రాష్ట్రానికి రాజధాని నిర్మించాలని ఉద్దేశంతో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. అయితే అధికారం మారిన తర్వాత ప్రస్తుతం మావిగన్ పేరుతో కొత్త ఆలోచనకు అద్భుతమైన రాజధాని రూపకల్పన చేశారన్నారు. అయితే మరిగన్ అమల్లోకి వస్తే చంద్రబాబు నాయుడు తన పచ్చ మీడియా అనుయాయులకు దోచిపెట్టడం వీలు కాదనే ఉద్దేశంతో, మావిగన్ పై దుష్ప్రచారం చేయిస్తున్నారన్నారు. గతంలో కూడా తిరుపతి లడ్డులో జంతు కొవ్వు కలిసి ఉందని, చేపల కొవ్వు కలిసి ఉందని దుష్ప్రచారం చేశారని అన్నారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలలో అడుగు నిర్మాణానికి కేవలం రూ. 3,500 అవుతుంటే అమరావతిలో మాత్రం రూ.14 వేలు నుండి రూ.16 వేలు వరకు తీసుకుంటున్నారని ఆరోపించారు. బెంగళూరు, హైదరాబాద్ వంటి రాజధాని నగరాలను ఎవరు నిర్మించలేదని, ఆపాటికే అభివృద్ధి చెందిన నగరాలను రాజధానులుగా ఏర్పాటు చేయడం ద్వారా అక్కడ మరింత అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా అదే సూత్రాన్ని అమలు చేయాలన్నారు. రాజధాని పేరుతో అప్పులు తీసుకురావడం మానివేయాలి అన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టి కేవలం ఫైన్ ల పేరుతో ప్రజలను దోపిడీ చేయటం ద్వారా రాదన్నారు. రాజకీయంగా తమను ఎదుర్కొనలేకే వ్యక్తిగతంగా, పోలీసులతో దాడులు చేయటం, కేసులు పెట్టించి భయానికి గురి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు పెట్టి ప్రజలు ఓట్లు వేస్తే అన్ని గ్రామాలలో ప్రాంతాలలో వైసీపీ విజయం సాధిస్తుందన్నారు. పోలీసుల ద్వారా ఓట్లు వేస్తే మాత్రం టిడిపి గెలుస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పంటకు గిట్టుబాటు ధర తగ్గటం లేదన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో ప్రజా వ్యతిరేకత బాగా పెరిగింది అన్నారు. అన్నా క్యాంటీన్లకు మేము వ్యతిరేకం అన్నారు. ఎంతమంది అన్నా క్యాంటీన్లలో భోంచేస్తున్నారు లెక్కలు చెప్పాలని ప్రశ్నించారు. అన్నా క్యాంటీన్ ల ద్వారా అన్నం పెట్టడం కన్నా, పేదవాడి ఆర్థిక పరిస్థితిని మెరుగు చేయడం ద్వారా పేదలు మరింత అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు నాడైనా, తన వక్ర బుద్ధిని మార్చుకుని ప్రజా సమస్యలపై దృష్టి సాధించాలన్నారు. చంద్రబాబు నాయుడుకు నైతిక విలువలు లేవన్నారు. ఒకవైపు తాము మహిళా బిల్లుకు మద్దతు తెలుపుతూ, మరోవైపు మహిళా బిల్లును వ్యతిరేకిస్తున్న రేవంత్ రెడ్డితో దండలు వేసుకొని ఫోటోలు దిగటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు వైసీపీ నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, ఇన్చార్జులు దద్దాల నారాయణ, కుందూరు నాగార్జునరెడ్డి, జూపూడి ప్రభాకర్, డాక్టర్ మాదాసి వెంకయ్య, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాశం జిల్లా విద్యా వ్యవస్థను శిఖరాన నిలబెట్టిన కేజీబీవీ విద్యార్థినులు

ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు

అభినందించిన కలెక్టర్లు రాజాబాబు, విజయ సునీత

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 20)



ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ విద్యార్థినులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో విశిష్ట స్థానాలను దక్కించుకున్నారు. ఇంటర్ వృత్తి విద్య విభాగంలో కేజీబీవీ విద్యార్థిని కటికెల భాగ్య 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకును కైవసం చేసుకొని ప్రకాశం జిల్లా గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి చేర్చింది. అలాగే ఎంపిసి విభాగంలో కామినేని భవాని 1000లో 985 మార్కులు సాధించి ప్రభుత్వ రంగ (తరువాయి 4లో...)

## మెగా జాబ్ మేళాతో 1338 మందికి ఉద్యోగాలు

మార్కాపురం ఎమ్మెల్యే కందుల, జిల్లా కలెక్టర్ విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 20)

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీతలు అన్నారు. సోమవారం ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని బి కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను వారిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. నిరుద్యోగులకు చక్కని వేదికలుగా ఈ జాబ్ మేళాలు ఉపయోగపడుతున్నాయని వివరించారు. జాబ్ మేళాలకు విశేష స్పందన రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా నిరుద్యోగులను మోసం చేయకుండా ఒక లక్ష్యం ప్రకారం ఉద్యోగ అవకాశాలు యువతకు కల్పిస్తున్నామని తెలిపారు. సాఫ్ట్ వేర్ కంపెనీలతోపాటు వివిధ ఎంఎన్ సీ కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి ఆనందం వెలిబుచ్చారు. అనంతరం అభ్యర్థులకు 74 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అభ్యర్థులందరికీ వారి తల్లిదండ్రులకు గౌరవ శాసనసభ్యులు వారు భోజన సదుపాయం కల్పించారు. సాయంత్రం నియామక పత్రాలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన మార్కాపురం జిల్లాలో ఇంత భారీ ఎత్తున రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించడం ఆనందకరమన్నారు. ఈ జాబ్ మేళాలో 2332 అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారని, వారిలో 1338 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా (తరువాయి 4లో...)

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న పాలనాదక్షుడు సీఎం చంద్రబాబు నాయుడు



తెలుగువారి ఖ్యాతిని చంద్రబాబు విశ్వవ్యాప్తం చేశారు

చంద్రబాబు నాయకత్వ పటిమ, పోరాట స్ఫూర్తి, పాలనదక్షత, ఆర్థిక సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధి చిహ్నాలు

పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు

పి4 విధానం దీర్ఘ దృష్టి నాయకత్వానికి నిదర్శనం

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 20)

ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగరాయకొండ కొండ, పొన్నలూరు, కొండపిలలో జరిగిన సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సింగరాయకొండ అన్న క్యాంటీన్లో మంత్రి పేదలకు భోజనం వడ్డించిన అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సతీమణి భువనేశ్వరి రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం అందజేసి ఒక రోజు పేదల ఆకలి తీర్చారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న పాలన దక్షుడు చంద్రబాబు నాయుడు. తెలుగువారి ఆత్మగౌరవం చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అయితే తెలుగువారి ఆత్మవిశ్వాసాన్ని విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు నాయకత్వ పటిమ, పోరాట స్ఫూర్తి, పాలనదక్షత, (తరువాయి 4లో...)

# మెగా జాబ్ మేళాతో 1338 మందికి ఉద్యోగాలు






ఈ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇప్పటికే ఆరు లక్షల పైతీయులకు ఉద్యోగాలు ఇచ్చామని త్వరలో మరో 10 లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ప్రభుత్వం ఉందని అన్నారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ నదన్ బాబు, తెదేపా, భాజపా నాయకులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి ఆనందం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, కౌన్సిలర్ నాలి కొండయ్య, తెదేపా, భాజపా నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 20)
కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి సోమవారం జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. కొనిజేటి చంద్రశేఖర్ సతీమణి భాగ్యలక్ష్మి కుమార్తె నామకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఎఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ మశీచూరు సూర్యనారాయణ రెడ్డి చిన్నారికి నామకరణం సందర్భంగా పాపకు తన ఆశీస్సులు అందజేశారు. కొణిజెటి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు గడిపిన చైర్మన్ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు మరియు స్థానిక నాయకులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. "పాప ఆరోగ్యంగా, విద్యాబుద్ధులతో గొప్ప స్థాయికి ఎదగాలి" అని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొనిజేటి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన సూర్యనారాయణ రెడ్డి కి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే అనంతరం సూర్యనారాయణ రెడ్డికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు,పువ్వాడి పుల్లయ్య సతీమణి పద్మావతి, వెంకట నవీన్ లు డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కె వి సుబ్బారావు, విద్యావేత్త సి వి నాగేశ్వరరావు, రమణ, సత్యం, టిడిపి నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, పంగా శ్రీకాంత్‌రెడ్డి, ఆరవ శ్రీనివాసులురెడ్డి, పాలకొండు రాజశేఖర్‌రెడ్డి, పలువురు నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా వెయ్యి మందికి పైగా మజ్జిగ వితరణ




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 20)
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం మైదుకూరు రోడ్ అన్న క్యాంటీన్ మంచినీటి చలివేంద్రం వద్ద తెలుగుదేశం పార్టీ మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్‌రెడ్డి, బోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, అలాగే జోగిరెడ్డి గారి పల్లెకు చెందిన లంకమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బీరం చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో దాదాపు 1,000 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే అనేకమంది బాటసారులకు అన్న క్యాంటీన్లో అన్నదానశీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా పలువురికి వడ్డించారు. అనంతరం ముఖ్యమంత్రి కి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవి సుబ్బారావు, ముచ్చర్ల ప్రవీణ్, అనిల్, కృష్ణ, జొన్నలగడ్డ సుధాకర్, పెసల సుధాకర్, మిత్తికాయల రమణ, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, నాగేంద్ర, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్న పాలనాదక్షుడు సీఎం చంద్రబాబు నాయుడు




ఆర్థిక సంస్కరణలు రాష్ట్ర అభివృద్ధి చిహ్నాలు. పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు, పి4 విధానం దీర్ఘ దృష్టి నాయకత్వానికి నిదర్శనం. నాడు అలిపిరిలో 23 క్లైమోర్ మైన్లు పేల్చినా మృత్యుంజయుడిగా వెంకటేశ్వరుని ఆశీస్సులతో తిరిగి వచ్చి పాలన సాగిస్తున్న ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి స్వామి అన్నారు.

## సమ సమాజ స్వాప్నికుడు చంద్రబాబు అంబరాన్ని తాకిన చంద్రబాబు జన్మదిన వేడుకలు




### 76 కేజీల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 20)
సమ సమాజ స్వాప్నికుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. సోమవారం నియోజకవర్గం వ్యాప్తంగా విజనరీ సీఎం నారా చంద్రబాబు 76వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ముందుగా పట్టణంలోని స్థానిక రింగ్ రోడ్డు నందు పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి భారీ కేక్ ను కట్ చేసి, శ్రేణులకు పంచి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక వడ్డె ఓబన్న సెంటర్ నందు పట్టణాధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని, 76 కేజీల భారీ కేక్ ను పెద్దఎత్తున తరలివచ్చిన కూటమి పార్టీల శ్రేణుల సమక్షంలో కట్ చేసి, సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆ ప్రాంతంలోనే పార్టీ నాయకులు ముంజుల వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, సంక్షేమ పథకాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి కోట్లాది మంది హృదయాల్లో చంద్రబాబు చెరగని ముద్రవేసుకున్నారని ప్రశంసించారు. కూటమి ప్రభుత్వంలో మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి దిశగా దూసుకుపోవడంలో సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఐదేళ్లు మాచర్లను మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు దోచుకుని, రాక్షస పాలన సాగించారని విమర్శించారు. గుడుంబ శంకర్ మాదిరిగా పిన్నెల్లి సోదర్లు ఎన్నో అక్రమాలకు పాల్పడి, నియోజకవర్గాన్ని ఛంబల్ లోయ కన్నా దారుణంగా మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన 198 మందికి అక్రిడేషన్ కార్డులు మంజూరు

చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులైన పాత్రికేయులు ఎన్‌వి రమణ, ఎం వెంకటరమణ, మేకపాటి మాల్యాద్రి, ఎ సుబ్బారావు, సి ఆనంద్ బాబు, బి వెంకట్రావు, సిహెచ్ సుధాకర్, సి మల్లికార్జున, కె శ్రీనివాసులు, బి రవికృష్ణ ప్రసాద్, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, కార్మికశాఖ సహాయ కమీషనర్ దుర్గ భవాని, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఆర్‌టిసి డిఎం శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్ఓ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా విద్యా వ్యవస్థను శిఖరాన నిలబెట్టిన కేజీబీవీ విద్యార్థినులు



జూనియర్ కళాశాలలలో ప్రకాశం జిల్లా ప్రథమ ర్యాంకును సాధించగా, భీమవరపు వేంకట శిరీష 982 మార్కులతో జిల్లా మూడవ ర్యాంకును పొందింది. అదే విధంగా కేజీబీవీ విభాగంలో ఎం సుజాత 979 మార్కులతో బైపీసీ విభాగంలో జిల్లా ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్, సమగ్ర శిక్షా చైర్మన్ పి రాజబాబు, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలు పిజిఆర్ఎస్ హాలులో విద్యార్థులతో మాట్లాడి వారిని అభినందిస్తూ వారి కృషి, పట్టుదల ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల ప్రతిభ రాష్ట్రస్థాయిలో ప్రతిష్టను సాధించేలా మార్గనిర్దేశం చేసిన సమగ్ర శిక్షా జిల్లా ప్రాజెక్ట్ అధికారి అనిల్ కుమార్ దాసరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో కె ఎం హేమలత, సంబంధిత అధికారులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కేజీబీవీ విద్యార్థినుల ఈ ఘన విజయం జిల్లా విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలకు దారి చూపనుంది.

## అభివృద్ధి సంక్షేమం ఆయనకు రెండు కళ్ళు మంత్రి స్వామి





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 20)
ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం అపారమైన దూర దృష్టి గల వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకత అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో సోమవారం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి స్వామి నాయకులు కలిసి కేక్ కట్ చేసి బర్త్డే విషెస్ తెలిపారు. సామీ మాట్లాడుతూ అభివృద్ధి పట్ల ఆత్మవిశ్వాసంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని ఆయన తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నల అండగా నిలిచే వ్యక్తిత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతమన్నారు. రాజధాని అమరావతి రూప శిల్పిగా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన దూర దృష్టి గల నాయకుడని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు ఐటీ ఎంతగానో అభివృద్ధి చేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో పాటు దీర్ఘాయుష్షో జీవించాలని కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం ముప్పాళ్ళ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామస్వామి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, గుమ్మల వెంకట్రావు,మన్నెం రమణయ్య, వడ్డే మాల్యాద్రి, ఎర్ర నరేంద్ర కుమార్, తానికొండ మహేంద్ర, జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, పల్లపోతు రమేష్ బాబు, రమణారెడ్డి, రాఘవరెడ్డి, మాధవ రెడ్డి, పసల రమణయ్య, గ్రంథం నరసయ్య, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు
# 76 కేజీలు కేక్ కట్ చేసి సంబరాలు

## రక్తదాన శిబిరం ప్రారంభించిన డిసిసి బ్యాంక్ చైర్మన్




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 20)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు సేవా కార్యక్రమాలతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం మరియు 76 కేజీ కేక్ కటింగ్ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని డీసీసీ బ్యాంక్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకుడి పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా, ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడే రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ప్రజల క్షేమాన్ని కోరుకునే వ్యక్తి అని, ఆయన స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

**76 కేజీల భారీ కేక్ కటింగ్ :**

చంద్రబాబు నాయుడు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా ఆయన వయస్సును ప్రతిబింబించేలా 76 కేజీల భారీ కేక్‌ను డీసీసీ బ్యాంక్ చైర్మన్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తల హర్షధ్వానాల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

**విజనరీ లీడర్ చంద్రబాబు**

ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి ముఖ్యమంత్రి పాలన, అభివృద్ధిపై ప్రసంగించారు. అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు నాయుడు. కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే ఒక విజనరీ లీడర్ అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో హైటెక్ సిటీ స్థాపన నుంచి, నేటి నవ్యాంధ్ర నిర్మాణంలో ఆయన పోషిస్తున్న పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధిపై ఆయనకు ఉన్న మక్కువను గుర్తు చేస్తూ, కడప జిల్లాకు సాగునీరు మరియు పారిశ్రామిక అభివృద్ధి అందించడంలో ఆయన కృషిని వివరించారు. 76 ఏళ్ల వయస్సులోనూ యువకుడిలా శ్రమిస్తూ, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సీమాశిక్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కడప రిమ్స్ వారిచే రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, ఊరి బిశిడి మహేశ్ రెడ్డి, ఆరవ శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, చెరుకూరి రవికుమార్, పంగా శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జహంగీర్ భాష, పాలకొండు రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ కొంకుల రాంబాబు, మాచుపల్లి కృష్ణారెడ్డి, బీరం జయరామిరెడ్డి,పబ్బతి శివరామ్, సుబ్బారెడ్డి, కమలాకూరు రామకృష్ణారెడ్డి, బద్వేల్ నియోజకవర్గస్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం చేయాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు 61 ఫిర్యాదులు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు సోమవారం ఒంగోలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో "మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులు ఫిర్యాదిదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ సంబంధిత, ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఫిర్యాదిదారులు స్వేచ్ఛగా వినిపించారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదులను సవివరంగా పరిశీలించి, ప్రతి సమస్యపై సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ చట్టప్రకారం చర్యలు తీసుకొని త్వరితగతిన న్యాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఫిర్యాదులపై చేపట్టిన చర్యలపై నివేదికను సమర్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. "మీకోసం" కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును సత్వరంగా పరిష్కరించి, బాధితులకు న్యాయం కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వారిలో కొంత మంది వృద్ధులు, నడవలేని స్థితిలో ఉండేవారు ఫిర్యాదు చేయడానికి వస్తూ ఉంటారని, అలా వచ్చిన వారికి మర్యాదపూర్వకంగా వారి సమస్యలను విని సత్వర న్యాయం అందిస్తామని భరోసా వారిలో కలిగించాలని సిబ్బందికి తెలియజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి శ్రీధర్, ఒంగోలు రూరల్ సీఐ యం శేషగిరిరావు, కందుకూరు సిఐ షైక్ అన్వర్ బాషా, సంతమాగులూరు సీఐ పి శేషగిరిరావు, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
# చీమకుర్తి కేంద్రంగా గంజాయి, డ్రగ్స్ దందా కొనసాగుతుంది

### షేక్ సైదా అధికార ప్రతినిధి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 20)

ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 179 లైసెన్స్ గల మద్యం షాపులు నడుస్తుండగా వాటికి అనుబంధంగా బెల్ట్ షాపులు గ్రామ గ్రామాన, వాడ వాడనా, వీధి వీధిలో కుప్పలు తెప్పలుగా నడుస్తున్నాయని ఎలాంటి సమయపాలన లేకుండా అర్ధరాత్రిలో సైతం మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, ఎమ్మార్పీ రేట్లు కంటే అదనంగా బాటిల్ పై 10 నుంచి 20 రూపాయలు వరకు అదనంగా వసూలు చేస్తున్నారని సైదా అన్నారు. చీమకుర్తి గ్రానైట్ క్వారీల్లో దాదాపు 25 వేల మందికి పైగా కార్మికుల పనిచేస్తున్నారని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులకు గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సరఫరా చేసి వారిని మత్తులో ముంచి పని చేయిస్తున్నారని తరచూ ప్రమాదాలకు గురై ఈ క్వారీల్లో అనేకమంది కార్మికులు చనిపోతున్నారనీ, దీనికి కారణం ఎక్సైజ్ శాఖ సక్రమంగా తనిఖీలు నిర్వహించకపోవడమే కారణమని సైదా అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా చెందిన ఎక్సైజ్ శాఖ అధికారులు కానీ, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కానివ్వండి షాపుల్ని తనిఖీలు చేయకుండా నెలవారి మామూలు కక్కుర్తి పడి ఎక్సైజ్ శాఖ మామూళ్ల మత్తులో జోగుతుందని సైదా తీవ్రంగా విమర్శించారు. ఒక్కొక్క మద్యం షాపు నుండి నెలకి 20 వేల నుంచి 30 వేలకు పైగా మామూళ్లు అందుకొని అక్రమ మద్యం వ్యాపారాన్ని కొనసాగించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు అనుమతులు ఇస్తున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అలాగే ఎంఆర్పీ రేట్ల కంటే అధికంగా మద్యాన్ని అమ్మే షాపులను వెంటనే సీజ్ చేసి, లైసెన్సులను రద్దు చేయాలని, బెల్ట్ షాపులపై విస్తృతంగా దాడులు నిర్వహించి గ్రామాల్లో మద్యం షాపులు లేకుండా నిరోధించాలని సైదా కోరారు. లేనిపక్షంలో ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ ముట్టడిస్తుందని సైదా తెలిపారు. ప్రకాశం జిల్లాలో చెలరేగుతున్న మద్యం మాఫియా పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు.

# సిఎం చంద్రబాబు జన్మదినం
# సందర్భంగా అన్నా క్యాంటీన్‌లో
# తన సొంత డబ్బులతో పేదలకు అల్పాహారం అందించిన
# డివిజన్ అధ్యక్షులు గుంటూరు రాంబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)




విజనరీ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు 24వ డివిజన్ కొత్త కూరగాయల మార్కెట్ లోని అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు డివిజన్ అధ్యక్షులు గుంటూరు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా క్యాంటీన్లో ఈరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం,24 డివిజన్ అధ్యక్షుడు గుంటూరు రాంబాబు ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా అల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదాత ముందుచూపుతో ఆంధ్ర రాష్ట్రాన్ని నడిపిస్తున్నటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల కోసం పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూ ప్రజల్లోనే జీవిస్తున్నారని అలాంటి వ్యక్తి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఎం రామకృష్ణ, బేతంశెట్టి హరిబాబు, అబ్జర్వర్ బోను దుర్గ, చెంగల శెట్టి అశోక్, సుబ్బారావు గుప్తా, ఈవివిఎస్ లక్ష్మి, ఆదియ, రామకృష్ణ, జాన్‌బి, సిహెచ్ అంజమ్మ, పల్లపోతు వెంకటేశ్వర్లు, డి మహేష్, శంకర్, తదితరులు పాల్గొని పేదలకు అల్పాహారం వడ్డించారు.






## ప్రజలు సంతృప్తి చెందేలా మీ కోసం
## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

ప్రజలు సంతృప్తి చెందేలా ' మీకోసం' అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా ప్రత్యేక దృష్టి సాధించాలని చెప్పారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారితో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలలో విశ్వాసం నింపేలా, వారిలో సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను సకాలంలో సహాయకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 'మీకోసం' కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న దృష్ట్యా అధికారులు మరింత చురుగ్గా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులతో వ్యవహరించే ధోరణి కూడా మర్యాదపూర్వకంగా ఉండాలని ఆయన చెప్పారు. తమ పరిధిలో పరిష్కరించలేని సమస్యలు ఉంటే ఆ విషయాలను అర్జీదారులకు వివరించాలని, తగిన ఎండార్స్మెంట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**8 నుంచి 11 గంటల వరకు...**

వేసవి దృష్ట్యా ప్రజలు ఎండ బారిన పడకుండా ' మీకోసం ' కార్యక్రమ నిర్వహణ సమయాన్ని కలెక్టర్ మార్చారు. ఇకనుంచి ప్రతి సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. అర్జీదారులకు ఉదయం అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

**బసవన్నకు ఘన నివాళి**

మహాత్మా బసవేశ్వరుని జయంతిని పురస్కరించుకొని గ్రీవెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, ఇతర అధికారులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అభ్యుదయవాది బసవన్న అందరికీ ఆదర్శమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్‌రెడ్డి, విజయజ్యోతి, మాధురి, కళావతి, డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కిల్కారి సేవలు
## మాత శిశు మరణాలు తగ్గించాటానికే





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి వారి ఆధ్వర్యంలో ఒంగోలులోని వెంకటేశ్వర కాలనీ పట్టణ ప్రాథమిక కేంద్రం కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు, జిల్లా ఆశ నోడల్ అధికారి రాజేశ్వరి సందర్శించారు. కేంద్ర పరిధిలో యన్‌జిఓ కాలనీలో ఉన్న గర్భిణీ, బాలింతలను కలసి వారికి అందుతున్న కిల్కారి సేవలు, మిగతా సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కిల్కారి సేవలు యొక్క ఉపయోగాలు వివరించారు. నెలకు ఒకసారి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600403660 ని ప్రతి గర్భిణీ, బాలింతలు వాళ్ల మొబైల్ ఫోన్ సేవ్ చేసుకోవాలి చెప్పారు. మరల సమాచారని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వినవచ్చు. ఈ కిల్కారి కాల్‌లో గర్భిణీ తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారం గురించి, హైరిస్కు లక్షణాలు, ప్రమాదకరమైన లక్షణాలు, బర్త్ ప్లాన్, తల్లిపాల గురించి, టీకాల గురించి కుటుంబ నియంత్రణ పద్ధతులు ఇలా ప్రతినెల అతి ప్రాముఖ్యమైన సలహాలు సూచనలు చెపుతారు. గర్భిణీ 4 నెల మొదలుకొని పుట్టిన బిడ్డ సంవత్సరం వరకు నెలకు ఒక్కసారి కిల్కారి కాల్స్ వస్తాయి. కావున ప్రతి గర్భిణీ బాలింత కిల్కారి సేవలు విని తగు జాగ్రత్త తీసుకోవాలని తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మాతా శిశు మరణాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ని ప్రవేశ పెట్టిందని చెప్పారు. కావున ప్రతి ఆశలు, ఎయన్ఎంల వారి ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వాళ్ళ పరిధిలో ఉన్న ప్రతి గర్భిణీ బాలింత కిల్కారి సేవలు గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రమాదేవి, ఆశ, స్రవంతి పాల్గొన్నారు.

## చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు నూతన వస్త్రదానం, స్వీట్లు పంపిణీ



(షణ్ముఖవెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 20)
ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా కోటా శివరామకృష్ణ భార్య సుచిత్ర దాతల ఆధ్వర్యంలో చిన్నగంజాం గ్రామంలోని వాల్మీకి వృద్ధాశ్రయం నందు వృద్ధులకు వస్త్రదానం, స్వీట్లు పంచిపెట్టారు. ఇ కార్యక్రమంలో వృద్ధులు,తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

### అన్న క్యాంటీన్‌లో పేదలుతో కలిసి భోజనం చేసిన చీఫ్ విప్ జీవీ







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా వినుకొండ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం 76 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. వినుకొండ పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న పేదలకు చీఫ్ విప్ స్వయంగా భోజనాన్ని వడ్డించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాన్య ప్రజలతో కలిసి ఆయనే స్వయంగా అక్కడే భోజనం చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ అశ్రిఫాకు సన్మానం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 20)
గిద్దలూరు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ నందు 992 మార్కులు సాధించిన స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌గా నిలిచిన యూటీఎఫ్ సభ్యులు సయ్యద్ సాధిక్ యొక్క కుమార్తె సయ్యద్ అశ్రిఫాకు అభినందనలు తెలియజేస్తూ ఘన సన్మానాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామచంద్రరెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు పేరును రాష్ట్రస్థాయిలో నిలపిన ఆశ్రిఫాకు, ఈమే తల్లిదండ్రులకు, ఉత్తమ విద్యా బోధన అందించిన జీవన జ్యోతి విద్యా సంస్థల అధినేతలకు, లెక్చరర్ల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య, మహిళా కార్యదర్శి మాధవి దేవి, జిల్లా సిపిఎస్ కన్వీనర్ ఆవులరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఖాదర్, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగారెడ్డి, రఘురాం, మూడు మండలాల సంఘ బాధ్యులు, సభ్యులు పాల్గొని స్టేట్ ఫస్ట్ ర్యాంకర్‌కు అభినందనలు తెలియజేసి ఘన సన్మానం చేశారు

# వినుకొండలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

## పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు వినుకొండ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం తన కార్యాలయంలో 20 మంది వీధి వ్యాపారులకు తోపుడు బండ్లను జీవీ అందజేశారు. చీఫ్ విప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవయవ దానం కార్యక్రమానికి కార్యకర్తలు, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన ధీశాలి చంద్రబాబు అని కొనియాడారు. ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా ప్రజా పక్షాన పోరాడి, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని తన అనుభవంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నిత్య కృషీవలుడు మన బాబుగారు అని పేర్కొన్నారు. 90వ దశకంలోనే ఐటీ రంగాన్ని తెచ్చి తెలుగువారిని ప్రపంచస్థాయిలో నిలబెట్టిన మేధావి ఆయనని, నేడు అమరావతి నిర్మాణంతో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలుతో సంక్షేమ ఫలాలను ఇంటింటికీ అందిస్తున్నారని, వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై బాబుగారికి ఉన్న ప్రత్యేక మమకారం వల్ల సాగునీరు, తాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతున్నాయని వెల్లడించారు. నారా లోకేష్ నాయకత్వంలో యువతకు అండగా నిలుస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి ప్రధాత చంద్రబాబు ఆశయాలే మాకు మార్గదర్శకం





### మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్

### తలార్లపల్లెలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)
వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం తలార్లపల్లి పంచాయతీ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు స్థానిక హెడ్ క్వార్టర్ సచివాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ కోసం సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. 76వ ఏట అడుగుపెడుతున్న చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన సారథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా చంద్రబాబు గారి విజన్ వల్లే అభివృద్ధి సాధ్యమని, ఆయన ఆశయాలను ప్రతి గ్రామంలో అమలు చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు గారి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గుడిపూడి ఏసురత్నం, సీనియర్ నాయకులు మీసాల కృష్ణయ్య, కిష్టం నాగమల్లేశ్వరరావు, ఎర్రగొర్ల సాంబయ్య, స్కూల్ చైర్మన్ నాగయ్యతో పాటు మీసాల రమణయ్య, తులసి రావు, కిష్టం ఆంజనేయులు, రావులపల్లి ఆంజనేయులు, మణికంఠ, పుల్లారావు, లక్ష్మయ్య, ఆదాం, ఏసు తదితర పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు







(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఏప్రిల్ 20)
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధిని సమానంగా చేస్తూ ప్రజల మన్ననలు పొందిన ఏకైక ప్రజా నాయకుడు సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన తెచ్చిన సంస్కరణలతో ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారన్నారు. ఏడు పదుల వయస్సులో కూడా రోజుకు 18 గంటలకు పైగా పని చేస్తూ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నారని తెలిపారు. అటువంటి మహా నాయకుడి బాటలో పార్టీ శ్రేణులంతా నడవాలని కోరారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, అంకాల రోశయ్య, కోణంకి సాల్మన్, దేవిరెడ్డి శ్రీను, కంది వెంకటరెడ్డి, బాలయ్య, పగడాల వెంకటరెడ్డి, వీరేపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఖ్యమంత్రి నారా చంద్రబాబు

### జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఏప్రిల్ 20)
యర్రగొండపాలెం పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, వ్యవసాయం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, నారా చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అయన కారణజన్ముడని కొనియాడారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి 76వ జన్మదిన సందర్భంగా రూ.76 లక్షలను అన్న క్యాంటీన్‌లకు అందజేసి రాష్ట్రవ్యాప్తంగా పేదలకు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా, అందులో భాగంగా యర్రగొండపాలెంలోని అన్న క్యాంటీన్‌లో ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ సెక్రటరీగా వల్లభనేని



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 20)
జిల్లా కేంద్రమైన మార్కాపురం బార్ అసోసియేషన్ సెక్రటరీగా సీనియర్ న్యాయవాది, పెద్ద దోర్నాలకు చెందిన వల్లభనేని కాశయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధక్షులుగా ఎస్ కె మహబూబ్ అలీ, సంయుక్త కార్యదర్శిగా కడియం రామయ్య, మహిళా సెక్రటరీగా ఆకుల ఉషారాణి, కోశాధికారిగా తంగిరాల కమల, పద్మజలు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక్క అధ్యక్ష పదవికి తప్ప మిగతా పదవులన్నిటికి ఒక్కక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఈ పదవులన్ని ఏకగ్రీవమయ్యాయి. ఇది ఇలా ఉండగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాదులు వున్న ఎం శివశంకర్‌రెడ్డి, కెవెల్ రాజులు తలపడుతున్నారు. దీంతో అధ్యక్ష పదవికి అనివార్యంగా ఎన్నిక జరగనుంది.

# మణికేశ్వరంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు పేదలకు నిత్యావసరాల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 20)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా మణికేశ్వరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నేతలు గ్రామంలోని 13 మంది పేదలకు రూ.15,900 విలువ గల సరుకులను నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బలరామిరెడ్డి, మాథ్యూస్, రూబేను, శివ, చినబాబు, అబ్రహాం, పాంటింగ్, ముస్తఫా, సుధాకర్, స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీబర్త్ డే చంద్రబాబు సార్

**ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో కందుకూరులో అట్టహాసంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుక**
**పార్టీ కార్యాలయం, అన్న క్యాంటీన్‌లో కేక్ కటింగ్**
**ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**









**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 20)**

ముఖ్యమంత్రి చంద్రబాబు 76వ జన్మదినం సందర్భంగా, కందుకూరులో వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు, బాబుగారి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం ఏర్పడింది. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు. భారీ కేక్ కట్ చేసి, నేతలకు తినిపించారు. చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**తరతరాలు గుర్తుంచుకునే గొప్పనేత చంద్రబాబు ఎమ్మెల్యే నాగేశ్వరరావు**

తెలుగునేల చిరస్థాయిగా గుర్తుంచుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతి భవిష్యత్తుకు రూపకల్పన చేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన సందర్భంలో బాబు ప్రజల కోసం పడిన కష్టం మరువలేమన్నారు. ఆయన ఇచ్చిన ఒక్క పిలుపుతో 33 వేల ఎకరాల భూములను రైతులు త్యాగం చేస్తే, జగన్మోహన్ రెడ్డి కక్షగట్టి అమరావతి నాశనానికి కుట్ర పన్నారని విమర్శించారు. సీనియర్ రాజకీయ వేత్తగా, భవిష్యత్తును సరిగ్గా అంచనా వేయగలిగే దార్శనికుడిగా చంద్రబాబు అనుభవం, జగన్ లాంటి రాక్షసుల నుంచి మనల్ని కాపాడుతోందన్నారు. జగన్ హయాంలో పారిపోయిన కంపెనీలు, పెట్టుబడులు, తిరిగి చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి వస్తున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అమరావతి, పోలవరం, ఐటీ కంపెనీలు, పోర్టులు ఇలా అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం చంద్రబాబునాయుడు కే సాధ్యమన్నారు. గత ఏడాది ఆయన కందుకూరు వచ్చినప్పుడు, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 50 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రస్తావించారు. కందుకూరు పట్టణ రూపురేఖలు మారడానికి ఆయనే కారణమన్నారు. చంద్రబాబు సారథ్యంలో, రాష్ట్రం మరింత బలమైన ఆర్థిక, పారిశ్రామిక శక్తిగా తయారు కాబోతోందని అన్నారు.

**చలివేంద్రం ప్రారంభం**

పట్టణంలోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. వేసవిలో ప్రజలు, ప్రయాణికుల కోసం మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

**అన్నక్యాంటీన్ వద్ద పేదలతో మమేకమై...**

చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకొని పార్టీ నేతలతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద భారీ కేక్ ను ఎమ్మెల్యే నాగేశ్వరరావు కట్ చేశారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్ కు రూ.76,000 విరాళం అందించారు. అలాగే పిడికిటి వెంకటేశ్వర్లు 27 వేలు, ఉప్పుటూరి శ్రీనివాసరావు రూ.25 వేలు, అల్లం వెంకటేశ్వర్లు రూ.7,600 రూపాయలు విరాళం ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా పేదలందరికీ భోజనం వడ్డించారు. ఎక్కడి నుంచి వచ్చారు, ఆహారం ఎలా ఉంటుందని వివరాలు అడుగుతూ వారిని పలకరించారు. అక్కడే నేతలతో కలిసి భోజనం చేశారు. చంద్రబాబు పుట్టినరోజున రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ఉచితంగా అన్నదానం చేసేందుకు నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్ ట్రస్ట్ కు రూ.76 లక్షలు అందించిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అందరికీ గుర్తు చేశారు.

**ఆసుపత్రిలో పండ్లు పంపిణీ**

అనంతరం కందుకూరులోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించడంతోపాటు రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలిగేలా ఆయనకు ఆశీర్వచనాలు అందించాలని ఈ సందర్భంగా నేతలు రోగులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాదాల లక్ష్మీనరసింహం, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నాదెళ్ల వెంకటరమణయ్య, చిలకపాటి మధు, షేక్ రఫీ, షేక్ సలాం, షేక్ రూబీ, చదలవాడ కొండయ్య, వడ్డేళ్ల రవిచంద్ర, కూనం నరేంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు, రెబ్బవరపు మాల్యాద్రి, పొడపాటి మహేష్, ముచ్చు శ్రీను, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ మున్నా, ముచ్చు రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జనభా గణనకు ప్రజలందరూ సహకరించాలి



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 20)**

భారత ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు, జనభా గణన (జవఅంబం) 2027 ప్రక్రియపై ఎన్నుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల పాటు సమగ్ర శిక్షణా కార్యక్రమం గిద్దలూరులోని సీతారామ కళ్యాణ మండపం నందు విజయవంతంగా పూర్తిచేయబడింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు (ఛార్జ్ ఆఫీసర్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 2027 జనభా గణన దేశంలోనే మొట్ట మొదటి పూర్తిస్థాయి డిజిటల్ సెన్సస్ అని, దీనిని అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి శిక్షకులుగా డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ఎం బాల గురవయ్య, రామ చంద్రారెడ్డిలు నియమించబడి ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చారు. చక్కటి శిక్షణ ఇచ్చినందుకు ఫీల్డ్ ట్రైనర్లకు చార్జ ఆఫీసర్ ఈవి రమణ బాబు ఘన సన్మానం చేశారు.

## పాలిసెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 20)**

ఈ నెల 25వ తేదీన జరగబోవు పాలిసెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో పరీక్షల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, వైద్య సదుపాయం, బస్సుల సౌకర్యం వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ పరీక్షలకు జిల్లాలోని మార్కాపురం, పొదిలి, కనిగిరి, గిద్దలూరు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందన్నారు. అదేవిధంగా 24వ తేదీ జరగబోవు ఏపీఆర్జేసీ, డీసి పరీక్షల ను సైతం పకడ్బందీగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ వలియా, ఏపీఆర్జేసీ జిల్లా కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, మార్కాపురం ఆర్టీసీ డిఎం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 20)**



మండలంలోని 19 పంచాయతీల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నివేదికలపై ప్రజా వేదికను మంగళవారం నిర్వహిస్తామని మండల ఉపాధిహామీ కార్యాలయం ప్రకటించింది. ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరగనుందని ఎంపీడీవో మరియదాసు, ఏపీఓ మోషే తెలిపారు. 2025 డిసెంబర్ 21 నుంచి 2026 జనవరి 30 వరకు మండలంలోని గ్రామాల్లో చేపట్టిన సామాజిక తనిఖీ సమయంలో గుర్తించిన అంశాలు, కార్మికుల సమస్యలు, పనుల నాణ్యత, ధన వినియోగంపై ప్రజలు తమ అభిప్రాయాలు, ఫిర్యాదులు, సూచనలు వెల్లడించే అవకాశముందని అధికారులు తెలిపారు. గ్రామాల వారీగా వచ్చిన నివేదికలను ప్రజల ముందుకు తెచ్చి పారదర్శకతను పెంపొందించడం, ఉపాధి హామీ పనుల అమలులో లోపాలను సరిదిద్దడమే ఈ ప్రజావేదిక లక్ష్యమని ఎంపీడీవో పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా స్టూడెంట్స్‌కి బుక్స్ అందజేత





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు 21వ డివిజన్ గొల్లపూడి బాబురావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్లల హాస్టల్‌లో స్టూడెంట్స్‌కి బుక్స్ పంపిణీ చేసారు. స్నాక్స్, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా అబ్జార్వర్స్ చావలి రాజేష్ , కేశన శేషమ్మ, కన్వీనర్ కోటపాటి కాశీరావు, పొన్నూర్స్ శ్రీహరి, బొర్రా లక్ష్మి చంద్ర శేఖర్, చావలి సుదీర్, పొన్నూర్స్ మురళి, గుంజి నరసింహారావు, దగ్గుమాటి ఝాన్సీ, దేవరకొండ అనుపమ కుమార్, పందిళ్ళ హనుమంతరావు, నిరంజన్ కుమార్, జగన్నాధం, మహేష్, పందిళ్ళ చక్రవర్తి, ఏసి రత్నం, సుబ్బారావు, ఆనంద్, చైతు, కొడాలి శ్రీను, రవి, హాస్టల్ సిబ్బంది, పిల్లలు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పార్టీ ఆఫీస్‌లో కార్యక్రమం రక్తదానంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల మార్చి నెల వేతనాలు, స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**ఒకటో డివిజన్ మాస్టర్ పాయింట్ వద్ద నిరసన, ధర్నా**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

మున్సిపల్ కార్మికుల మార్చి నెల వేతనాలు,స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఒకటో డివిజన్ మాస్టర్ పాయింట్ వద్ద నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక ఒంగోలు నగర పారిశుద్ధ్యం ఒకటో డివిజన్ మస్ట్ పాయింట్ వద్ద కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ తంగిరాల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధం, ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు మార్చి నెల వేతనాలు అలాగే ఏప్రిల్ నెల పూర్తవుతున్న నేటికీ కార్మికులకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కార్మికుల కుటుంబాలు జీవన ఉపాధి తింటానికి తిండి, చిల్లర కొట్టు అప్పులు ఇవ్వ లేకుండా, కరెంటు, గ్యాస్ బిల్లులు, పిల్లల చదువులు తదితర అంశాలతో పారిశుద్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, ఆప్కోస్తా కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు రాక చాలా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. వెంటనే మార్చి నెల వేతనాలు ఆప్కాస్ రద్దుని వెనక్కి తీసుకోవాలని అలాగే పోర్టబుల్ ప్రక్రియను ఆపాలని తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో కార్మికులు ఐక్య పోరాటానికి సమ్మెలోకి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆకాశము ఆప్కాస్‌ను రద్దు చేసి నిధి పోర్టబుల్ నిధి పోర్టబుల్ ప్రక్రియని తీసుకొచ్చి లోకల్ టెండర్లకు కాంట్రాక్ట్ వ్యవస్థను అప్పజెప్పే విధానాన్ని మున్సిపల్ కార్మికులుగా యూనియన్ గా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత ఏడు సంవత్సరాల నుండి కార్మికులు ఆకాశంలో పని చేస్తూ ప్రతినెల మొదటి వారంలో వేతనాలు వచ్చే విధంగా ఆప్కాస్ సంస్థ నుండి కార్మికులకు వేతనాలు ప్రతినెల పెండింగ్ లేకుండా వస్తా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధి పోర్టబుల్ ఏర్పాటు చేయటం ద్వారా కార్మికులకు ఉపాధి భద్రత వేతనాలు నెలలు తరబడి, అలాగే విధి విధానాలు ఏర్పాటు చేయకుండా నిధి పోర్టబుల్ ఏర్పాటు చేయటం అనేది కార్మికులు పక్షాన అన్యాయం చేయటం అని వ్యక్తపరిచారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసరావు మాట్లాడుతు కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలని చనిపోయిన కార్మికులు కుటుంబాలు, అనారోగ్యంతో ఉన్న కార్మికుల కుటుంబాలకు, 60 సంవత్సరాల నుండి రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పించకుండా అధికార పార్టీ వాళ్లే కార్యకర్తలను ఉపాధి కల్పించమని అన్నారు. కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు, చనిపోయిన కార్మిక కుటుంబాలకు పిఎఫ్ క్లెయిమ్స్ ను తదితర సమస్యలను పరిష్కరించాలని, కనీస సౌకర్యాలైన చీపుర్లు, పుష్ కార్డులు, సేఫ్టీ మెటీరియల్‌ను రెగ్యులర్‌గా ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం బాబు, టి రమేష్, భారతి, అక్కేశ్వరరావు, సునీత, బి చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద జాగర్లమూడిలో వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి పునః ప్రతిష్ట

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్‌రెడ్డి**






**(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, ఏప్రిల్ 20)**

యద్దనపూడి మండల పరిధిలోని పెద్ద జాగర్లమూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి పునః ప్రతిష్ట మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఆలయానికి చేరుకున్న మధుసూదన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని, పునః ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమం, అభిషేక కార్యక్రమాల్లో ఆయన నిమగ్నమయ్యారు. స్వామివారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

**ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత :** అనంతరం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల భక్తి భావం పెరగడమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యత పెంపొందుతుందని పేర్కొన్నారు. పురాతన ఆలయాల పునరుద్ధరణకు గ్రామస్తులు తీసుకుంటున్న చొరవను ఆయన అభినందించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేయగా, ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మానుకొండ శ్రీనివాసరెడ్డి, నక్కా పోతి రెడ్డి, ఆళ్ళ చెంచు బాబీ రెడ్డి, అట్లూరి లక్ష్మారెడ్డి, కొల్లా సాంబశివరావు, వెంకటేశ్వరరెడ్డి, బుడే, లక్ష్మయ్య, వివిధ గ్రామాలకు చెందిన ప్రముఖులు, భక్తులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక సేవలు అమూల్యం

## వారోత్సవాల ముగింపులో చీఫ్ విప్ జీవీ







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)**

వినుకొండ పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ఉన్న అగ్నిమాపక కేంద్రంలో ఆధ్వర్యంలో జరుగుతున్న వారోత్సవాలు ఘనంగా ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. "సురక్షిత పాఠశాల, సురక్షిత ఆసుపత్రి మరియు అగ్ని ప్రమాద రహిత సమాజం" అనే ఇతివృత్తంతో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు అగ్నిమాపక సిబ్బంది చేసే సాహసోపేతమైన విన్యాసాలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం

### చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 20)**

వినుకొండ కొండపై వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భగుడి ముఖ మండపం స్లాబు వేసే పవిత్ర కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినుకొండను రాష్ట్రంలోనే ఒక గొప్ప పవిత్ర పుణ్యక్షేత్రంగా నిలపాలన్నదే తమ సంకల్పమని చాటిచెప్పారు. భక్తులందరి భాగస్వామ్యంతో రూ. 7 కోట్లతో అద్భుతమైన ఆలయ పునర్నిర్మాణ పనులు సాగుతున్నాయని, నేడు గర్భగుడి మండప స్లాబు వేయడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లల సౌకర్యార్థం గతంలో నిలిచిపోయిన ఘాట్ రోడ్డును రూ. 12 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నామని, దీని ద్వారా భక్తులు నేరుగా వాహనాల్లో కొండపైకి చేరుకోవచ్చని తెలిపారు. వీటితో పాటు భక్తుల ప్రదక్షిణల కోసం 50 అడుగుల వెడల్పుతో 2 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ రోడ్డును, ఆలయ రక్షణ కోసం రూ.4 కోట్ల ఎండోమెంట్ నిధులతో పటిష్టమైన ప్రాకారాన్ని నిర్మిస్తున్నామన్నారు. వినుకొండ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, ఆధ్యాత్మికంగా ఈ ప్రాంతాన్ని సుభిక్షం చేస్తూ, అన్ని హంగులతో ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచే లక్ష్యంతో క్రికెట్ పిచ్ ఏర్పాటు

### ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు
### పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా
### క్రికెట్ పిచ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో ఆధునిక సౌకర్యాలతో క్రికెట్ పిచ్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ క్రికెట్ పిచ్‌ను సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ప్రారంభించారు. ఎస్పీ స్వయంగా బ్యాటింగ్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడంతో పాటు, పరస్పర సహకార భావనను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధులు క్లిష్ట స్వభావం కలిగినవిగా ఉండి, అనేక సందర్భాల్లో ఒత్తిడిమయ పరిస్థితుల్లో పనిచేయాల్సి ఉంటుందని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు. వ్యాయామం, యోగా, క్రికెట్ వంటి క్రీడల్లో నిరంతరం పాల్గొనడం వల్ల శరీరం దృఢంగా మారడమే కాకుండా, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందన్నారు. క్రీడలు పోలీస్ సిబ్బందిలో టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడంతో పాటు, విధుల్లో మరింత చురుకుదనాన్ని కలిగిస్తాయని ఎస్పీ తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరన్నారు. క్రికెట్ పిచ్ ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్ఐలు ప్రసాద్, మాల్యాద్రి, అస్లాం, తిరుపతి స్వామి, క్రికెట్ గ్రౌండ్ క్యూ రేటర్ బోడవరపు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు కాసు మహేష్‌రెడ్డి పై ఫిర్యాదు

### వైయస్ షర్మిలకి క్షమాపణలు చెప్పకుంటే తీవ్ర పరిణామాలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పై అసభ్యకరంగా, అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. "తెలుగుదేశం పార్టీకి ఊడిగం చేసే దాసి లాగా తయారైంది వైఎస్ షర్మిల" అంటూ సంబోధించడం రాజకీయ సంస్కృతి, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పరిగణిస్తూ ఖండనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. కాసు మహేష్ రెడ్డి పై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి అసభ్యకరమైన వ్యాఖ్యలను సహించబోమని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమే అయినా, వ్యక్తిగత దూషణలు, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం అనాగరికమని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంస్కృతికి స్థానం లేదని కైపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మా అభిమాన నాయకురాలు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గురజాల మాజీ వైసీపీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహేష్ రెడ్డి ఇంటిని ముట్టడించడం జరుగుతుందన్నారు. ఒంగోలు పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ మహిళా నాయకురాలిపై చేసిన ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, మహేష్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా హోమ్ మినిస్టర్ అనిత గారిని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఈరిగినేని వెంకట నరసయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పూర్తి బాధ్యత వహిస్తూ మహేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసి షర్మిలా రెడ్డి గారికి క్షమాపణ చెప్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శ రవి, జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంఘటనపై వివిధ వర్గాల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

# పీజీఆర్ఎస్‌కు 204 అర్జీలు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 20)**

మార్కాపురం కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 204 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ సంబంధించిన 126, ఇతర సమస్యలపై 78 అర్జీలు వచ్చాయని వారు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే వస్తున్నారని ఈ ధోరణి అరికట్టాలంటే భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ఒక్కటే మార్గం అన్నారు. ఇకనుంచి ఆ దిశగా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు ప్రభాకర్, శివరామిరెడ్డి, మైనింగ్ శాఖ జిల్లా అధికారి రవివర్మ, ఐసిడిఎస్ ఇంచార్జ్ పీడీ పద్మావతి, ప్రాంతీయ రవాణా శాఖ అధికారి రాంబాబు, జిల్లా పంచాయతీ రాజ్ ఇన్చార్జి అధికారి బాలు నాయక్ బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ఉంగరాల అజయ్ ఆధ్వర్యంలో డి.ఆర్.ఎం స్కూల్లో 100 మంది పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. అంతకు ముందుగా సీఎం పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను దామచర్ల కట్ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డీజేఆర్ ట్రస్ట్ 3200 మంది విద్యార్థులకు సైకిళ్లు అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇప్పటికే త్రోవగుంటలో డీజే ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 మంది విద్యార్థులకు సైకిల్ లు అందించినట్లు వివరించారు. మీరంతా బాగా చదువుకుంటుంటే, మీ భవిష్యత్ ప్రభుత్వం చూసుకుంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు బాగుండాలని జనార్దన్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు పర్సన్ చైర్మెన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నాయకులు మంత్రి శ్రీనివాసరావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, సింగరాజు రాంబాబు, గుర్రాల రాజ్ విమల్, ఈపూరు శివప్రసాద్, గడ్డం ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.





# కరేడు గ్రామంలో ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)**

మండలంలోని కరేడు గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నేలటూరి ఆదాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరేడు నీటి సంఘం అధ్యక్షులు మెట్టా శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మాజీ సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి మర్రి బోయిన వెంకయ్య, కరేటి గోపాల్ ఎస్సీ సెక్రెటరీ, పున్నేపల్లి శ్రీనివాసులు, సంకె బాలచందర్రావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మల్లవరపు వెంకటరావు, చిరుతోటి సుబ్బారావు, ఉప్పురెట్ల రామారావు, రేగలగడ్డ శ్రీనివాసులు, రేగలగడ్డ బ్రహ్మయ్య, పెల్లేటి యానాది, రామలింగం సురేష్, వాసు, వెంకటేశ్వర్లు, కాటాబత్తిన మహేష్, పోలిరెడ్డి, కత్తి అంకమరావు, తన్నీరు బ్రహ్మయ్య, రాచగాని కృష్ణ, చలంచర్ల వెంకటేశ్వర్లు, నంబూరు వెంకటేశ్వర్లు, సైకం కోటేశ్వరమ్మ, వల్లభుని రమణయ్య, కోటంగారి ప్రకాష్, పామంజి రాంబాబు, కత్తి కొండయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సీఎం చంద్రన్న జన్మదిన సంబరం




**సీఎం చంద్రబాబు కు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు**
**ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**
**ఏలూరి క్యాంప్ కార్యాలయంలో సీఎం జన్మదినోత్సవ వేడుక**
**మార్టూరులో 5 వేల మంది నోట్ పుస్తకాలు అందజేత**
**జిల్లా పరిషత్ హై స్కూల్ లో మొక్కల పంపిణీ**
**ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఐదు వేల మొక్కల పంపిణీ**
**అన్న క్యాంటీన్లో వెయ్యి మందికి ఉచిత అన్నదానం**
**ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన నేతలు**
**ఊరువాడ సీఎం చంద్రబాబు జన్మదినోత్సవ సంబరాలు**
**రాష్ట్రానికి సీఎం చంద్రబాబు టార్చ్ బేరర్**
**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఏప్రిల్ 20)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా అంబరాన్నంటాయి. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఊరూరా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సీఎం పట్ల అభిమానాన్ని ప్రజలు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు విశేషంగా జరిగాయి. కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు శు భాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో రాష్ట్రానికి మరింత సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. మార్టూరు పట్టణంలో 9 పాఠశాలకు ఐదు వేల మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు తీసుకున్నారు. అదే విధంగా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఐదు వేల మొక్కలను పంపిణీ చేశారు. మార్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో 500 మొక్కలను విద్యార్థులకు అందజేశారు. అలాగే సీఎం జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి అభిమానాన్ని చాటుకున్నారు. అన్నా క్యాంటీన్‌లో వెయ్యి మందికి ఉచిత అన్నదానం నిర్వహించడం ద్వారా అన్నపూర్ణ భువనేశ్వరి పేద ప్రజల ఆకలి తీర్చేలా సహాయం అందించారు. మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు తెలుగు యువత ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీఎం జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడగా, యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. దూరదృష్టి, అభివృద్ధి పట్ల అంకితభావం ఆయన నాయకత్వానికి ప్రతీక. రాష్ట్రాభివృద్ధికి ఆయన నిరంతర కృషి ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తోంది. ఏపీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఆయన విజన్ దేశానికే ఆదర్శం. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత పురోగతి సాధించాలని కోరుకుంటున్నాను. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని దేవుణ్ని మనసారా ప్రార్థిస్తున్నాను అని పేర్కొన్నారు. రాష్ట్రానికి సీఎం చంద్రబాబు నాయుడు టార్చ్ బేరర్ లాంటి నాయకుడన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ముందంజలో నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)**
దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఒంగోలులో సోమవారం జరిగిన జాబ్ మేళాలో ఉలవపాడు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు చెన్నైలోని 'ఏఫిసైన్సీ అకౌంట్ మేనేజ్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' కు ఎంపిక కాబడ్డారు. ఎంపికైన బి నవీన్, డి రవితేజ, ఏ అఖిల్‌ను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి సుజాత, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## మేలు జాతి లేగ దూడల అందాల ప్రదర్శన





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 20)**
ఒంగోలు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పశు సంవర్ధక శాఖ అధికారుల అధ్వర్యంలో చిన్నగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పల్లిపాలెం నందు మేలు జాతి లేగ దూడల ప్రదర్శన (అందాల పోటీలు) సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ప్రకాశం జిల్లా పశుగాకాభివృద్ధి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరైన కృత్రిమ గర్భధారణ ప్రాముఖ్యత, లేగదూడల ఆరోగ్య సంరక్షణ మరియు సెక్స్ ఫ్లోర్డెడ్ సేమన్ గుర్చి వివరించారు. చిన్నగంజాం పశువైద్యాధికారి డాక్టర్ బి కృష్ణ మాట్లాడుతూ లేగదూడల్లో పరన్నజీవుల వ్యాధులు, పశుపోషణలో మేలుకోవలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనలో 45 లేగదూడలు, 42 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శనకు వచ్చిన లేగ దూడలుకు ఇంజెక్షన్లు, ముందులు, టానిక్ లు ఉచితంగా అందజేశారు. మేలు జాతి ఉత్తమ దూడలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదగంజాం జెవిఓ సిహెచ్ కిషోర్, చిన్నగంజాం విఓ షేక్ మోబినా, గోనసపుడి ఎల్ఎస్ఎ కె జయ, పెదపూడి కుమార్, గోపాల మిత్ర రామయ్య, ఎఇఓ రామయ్య, పాడి రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే సోలార్ లక్ష్యం











**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)**
పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలతో సతమతమవుతున్న ప్రజలకు ఆ భారాన్ని తగ్గించడమే సోలార్ విద్యుత్ లక్ష్యంగా సామాన్యులకు ఊరటనిచ్చేలా, పర్యావరణహితమైన సోలార్ ఇంధన వ్యవస్థను అందుబాటులోకి తెస్తూ పొదిలి పట్టణంలో సూర్య అగ్ని సోలార్ షోరూం తన కార్యకలాపాలను సోమవారం ప్రారంభించింది. దర్శి రోడ్డులోని దుగ్గెంపూడి సుబ్బాయమ్మ, సుబ్బారెడ్డి కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన షోరూంను మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, కేపీ నాగార్జునరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సాని కొమ్ము శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సోలార్ విద్యుత్ వ్యవస్థ ఆవశ్యకతను తెలియజేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు, దీర్ఘకాలికంగా ఆర్థిక ప్రయోజనాలను పొందేందుకు సౌర విద్యుత్ ఉత్తమ మార్గమని చెప్పారు. సూర్య అగ్ని సోలార్ ద్వారా అమర్చుకునే విద్యుత్ వ్యవస్థ రాబోయే 25 ఏళ్ల పాటు ఉచిత విద్యుత్తును అందించేలా డిజైన్ చేయబడిందని తెలిపారు. సామాన్యులకు ఇటువంటి నాణ్యమైన ఉత్పత్తులను చేరువ చేయడం అభినం దనీయమని కొనియాడారు. కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి నూతన రూముల నిర్మాణానికి భూమిపూజ



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 20)**
మండల కేంద్రమైనతర్లుపాడు లోవెలసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి కొరకు స్థానిక గ్రామానికిచెందిన రిటైర్ట్ ప్రధానోపాధ్యాయుడు స్వర్గీయ గాయం వెంకటరామిరెడ్డి ధర్మపత్నిస్వర్గీయ సీతామహాలక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు సంయుక్తంగా కలిసి వేణుగోపాల స్వామి ఆర్థిక అభివృద్ధి చేకూర్చేందుకు తమ వంతుతల్లిదండ్రుల పేరు పై వాణిజ్య పరంగా ఉపయోగపడేందుకు వారి సొంత ఖర్చులతో రెండు రూములను నిర్మాణం చేపట్టేందుకు సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు ఆలయ అర్చకులు కారంపొడి సాయి, వేద పండితులు ఓరుగంటి ప్రసాదరావుల వేదపండితుల మంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అంతా ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జవ్వాజి విజయభాస్కరరావుల పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ధర్మకర్త జవాజి విజయభాస్కరరావు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఆదర్శ దంపతులైన స్వర్గీయ గాయం వెంకటరామిరెడ్డి సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి మండల ప్రజలను ఆకర్షించాడన్నారు. అంతేగాక ధర్మపత్ని స్వర్గీయ సీతా మహాలక్ష్మి మంచి రాజకీయ కుటుంబానికి చెందినవారు. దీంతో వీరిరువురి దంపతులకు నలుగురు ఆడ సంతానం కలరు. వీరందరినీ ఉన్నత చదువులు చదివించి వారందరికీ మంచి జీవితాన్ని కలగజేసారన్నారు. వీరి కుటుంబంలో అందరు ఉన్నత స్థాయిలో రాజకీయంగా ఆర్థికంగా స్థిరపడ్డారన్నారు. వీరి తల్లిదండ్రులు దైవచింతన కలిగినవారు కావడంతో వీరి కుమార్తెలందరూ వారి ప్రేమనురాగాలకు చిహ్నంగా గ్రామంలోని ప్రతి హిందూ దేవాలయానికి తోచిన విధంగా అభివృద్ధి కార్యక్రమంలో పాలు పంచుకుంటారన్నారు. వీరు నిర్మిస్తున్న రెండు వ్యాపార రూములను వారి సొంత ఖర్చులతో ఆలయ అభివృద్ధి కొరకు నిర్మించి ఆలయానికి శాశ్వతంగా విరాళంగా ప్రకటించి భూమిపూజ చేయడం గ్రామానికి శ్రేయస్కరమన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేయడంతో గ్రామంలో ప్రతి ఒక్కరు మగ సంతానాని కన్నా, ఆడ సంతానమే తల్లిదండ్రుల పై మమకారాన్ని చూపడంతో గ్రామ ప్రజలందరు హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు జంకె విజయలక్ష్మి, ఉడుముల సరస్వతి, వెన్నా ఇందిరా జడ్పిటిసి తర్లుపాడు, ఆమె భర్త వెన్నా హనుమారెడ్డి, గ్రామస్థులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, నడికట్టు చిన్న కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ, కోలగట్ల కాశిరెడ్డి, వాడేలా కృష్ణ ప్రసాద్, కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్, తర్లుపాడు, పార్లపల్లి ప్రసాద్, జవ్వాజి వెంకటేశ్వర్లు, చినమనగొండ సుబ్రహ్మణ్యం, కాలంగి శ్రీనివాసులు, ఏరువా వెంకటరెడ్డి, గాయం లక్ష్మిరెడ్డి, గోసు ఆదినారాయణ, వెలుగు వెంకటేశ్వర్లు, బెడుదూరి పుల్లయ్య, గోసు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం








**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఏప్రిల్ 20)**
బేస్తవారిపేట విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం నందు మార్కాపురం జిల్లా అధ్యక్షుడు గొట్టిక రవీంద్రనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ బివి సుబ్బారావుకి వీడ్కోలు సమావేశం, మార్కాపురం జిల్లా జిల్లా కార్యనిర్వ కార్యదర్శిగా ఎన్నికైన కే రమణరెడ్డి, జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సాని రంగనాయకులుకి సన్మానం నిర్వహించారు. అదే విధంగా మండలంలో ఏర్పడిన మండల ఉపాధ్యక్షుల స్థానంలో కె తిరుపతిరెడ్డి, జలపాటి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా, మండల కార్యనిర్వహక కార్యదర్శిగా ఐ తిరుపతయ్యను ఎంపిక చేసారు. తదుపరి నూతన సభ్యులకు ఘన సత్కారం నిర్వహించారు. చివరగా జిల్లా విశ్రాంత ఉద్యోగ సంఘ అధ్యక్షుడు గొటిక రవీంద్రనాథ్ రెడ్డిని సంఘ సభ్యులు అందరూ కలిసి ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

## బీసీలకు ఇచ్చిన హామీ మర్చిపోయారా..?


**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు**

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పుట్టినరోజు గుర్తుంది కానీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ బీసీలకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇస్తానని చెప్పి మర్చిపోయారా అని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి 50 సంవత్సరాలకే పెన్షన్ అన్నారు. మహిళలకు ప్రతి నెల డబ్బులు ఇస్తానన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలుపరచకుండా పేదల భూములు ఎక్కడ ఉంటే అక్కడ బడాబడా పారిశ్రామికవేత్తల కట్టబెడుతూ అభివృద్ధి చేస్తున్నాను రాష్ట్రాన్ని అని గొప్పలు చెప్పుకోవటం తప్ప ప్రజలకు చేసినది ఏమీ లేదని శ్రీనివాసరన్నారు. బీసీలే తెలుగుదేశం పార్టీకి ఎన్నుముక అని చెప్పుకునే ముఖ్య మంత్రికి బీసీ రక్షణ చట్టం గాలికి వదిలేసారు అని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే అమరావతి ఒక్కటే కాదని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి తప్ప ప్రజలను మోసం చేయకూడదని అన్నారు. వెంటనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రకటించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆందోళన కార్యక్రమాలు వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు.

## మేదరమెట్లలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, ఏప్రిల్ 19)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఉపాధ్యక్షుడు మన్నె రామారావు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నె రామారావు మాట్లాడుతూ చంద్రబాబు దూరదృష్టి గల నాయకుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను హైటెక్ సిటీగా అభివృద్ధి చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించారని పేర్కొన్నారు. ప్రస్తుతం అమరావతిని కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో శతవసంతాలు జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నె ప్రసాదు, మన్నె యుగంధర్, వంశి, క్రాంతి, అశోక్, విజయ్, వెంకటేష్, సాయి తదితర టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒంగోలు అగ్నిమాపక కేంద్రంలో ముగింపు కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)
అగ్నిమాపక వారోత్సవాలు 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒంగోలు అగ్నిమాపక కేంద్రంలో ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ విద్యార్థులు, ప్రజలు, రిటైర్డ్ ఎంప్లాయిస్ హాజరయ్యారు. తదుపరి కార్యక్రమానికి వచ్చిన వారికి వారోత్సవాలలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థుల కోసం డ్రాయింగ్ పోటీలు, వ్యాస రచన (ఎస్సీ రైటింగ్) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి కె శ్రీకాంత్‌రెడ్డి, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అగ్ని మాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఏప్రిల్ 20)
మద్దిపాడు మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని డిఆర్‌డిఎ వెలుగు ద్వారా డ్వాక్రా మహిళలు, విఓఏలకు మొబైల్ లు పంపిణి చేసి అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి సీఎంకి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ నారాయణ, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త కందుకూరి బాబు, ఎంపీడీఓ జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ మాధురి, ఎమ్మార్వో ఆదిలక్ష్మి, మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడక స్వాములు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), మల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మార్నేని రాఘవరావు, ఏపీఎంలు సుబ్బారావు, నరేంద్ర, రాజ్యలక్ష్మి, బాబురావు, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అప్సా రాష్ట్ర అధ్యక్షుడుగా పర్వతరెడ్డి కిషోర్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పర్వత రెడ్డి కిషోర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలులోని జుపిటర్ హైస్కూల్లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పర్వత రెడ్డి కిషోర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఎన్నికలు విశాఖపట్నంలో నిర్వహించారన్నారు. ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా తనను ఎంపిక చేశారు అన్నారు. దాదాపు 40 సంవత్సరాల ప్రైవేట్ విద్యారంగంలో తొలిసారిగా ప్రకాశం జిల్లాకు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక అయ్యే అవకాశం వచ్చిందన్నారు. తనకు సహకరించి, రాష్ట్ర అధ్యక్ష పదవి వచ్చేలా చేసిన రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 88 ప్రకారం మున్సిపల్ ప్రాంతంలోని స్కూళ్లకు 1000 చదరపు మీటర్ల ఆటస్థలం, గ్రామీణ ప్రాంతంలో 2000 చదరపు మీటర్ల ఆట స్థలం ఉండాలని నిబంధన ఉందన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలలో స్థలాల ధరలు పెరగడం వల్ల , రిజిస్ట్రేషన్ ఇబ్బందులు ఉండటంవల్ల స్థలం లీజు ఇవ్వటానికి ఎవరు ముందుకు రావడం లేదన్నారు. అందువల్ల జీవో నెంబర్ 88 ని గ్రామీణ ప్రాంతాలకు కూడా అమలు చేయాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్రైవేట్ స్కూల్స్ రేకుల షెడ్యూల్లో కాకుండా, భవనాలలో ఉండాలని నిబంధన, విద్యార్థుల రక్షణ దృష్టిలో ఉంచుకొని తాము దానిని స్వాగతిస్తున్నామన్నారు. అయితే రేకులు షెడ్యూల్ స్థానంలో, భవనాలు నిర్మించడానికి కొంత సమయం కావాలి కాబట్టి, దానిని అనుమతించాలని కోరారు. అలాగే గతంలోలా స్కూల్స్ పర్మిషన్ పది సంవత్సరాలకు ఒకసారి తీసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. బడ్జెట్ స్కూల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత స్కూలుకు తప్పు వడ్డీతో ఆర్థికంగా సాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. జూలై మాసంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఒంగోలులో భారీ ఎత్తున నిర్వహించేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు స్కూల్స్ యజమానులు బాబురావు, శ్రీనివాసరెడ్డి, మురళి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## పోషన్ పక్వాడ పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)
ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు మండలం గుడ్లూరు సెక్టార్‌లోని బసిరెడ్డి పాలెం పంచాయతీలో ఉన్న బసిరెడ్డి పాలెం అంగన్‌వాడీ సెంటర్ నందు ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులు. బాలింతలు .ఏడు నెలల నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు పోషణ పక్వాడ గురించి తెలిపారు. చిన్నపిల్లల మానసిక వికాసానికి అడ్డంగా మారుతున్న సెల్ ఫోన్లు. టీవీలకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. అలాగే రోజువారి ఆహారపు అలవాటుగా మారుతున్న జంక్ ఫుడ్ తీసుకోవడం వలన పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని. జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. పిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్లు , టీవీలు చూడటం వలన వారి మానసిక వికాసం దెబ్బతింటుందని .తద్వారా ఆలోచన శక్తి ,తెలివితేటలు, సృజనాత్మకత మందగిస్తుందన్నారు. అలాగే మరి కొంతమందిలో మాటలు రాకపోవడం , చూపు మందగించడం. ఊహాశక్తి లోపించటం, తదితర సమస్యలు తలెత్తుతాయన్నారు. బుల్లితెరకు చిన్నపిల్లలను దూరంగా ఉంచేందుకు చక్కటి కథలు, ఆటపాటల ద్వారా భాష నైపుణ్యాలు ఆరుబయట ఆటలను ఆడించడం సంస్కృతి, సాంప్రదాయాల పై అవగాహన కల్పించడం వంటివి చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు , గర్భవతులకు, బాలింతలకు సూచించారు. ఇటీవల కాలంలో జంక్ ఆహారం వినియోగించడం పెరిగిందనీ. ముఖ్యంగా బాలింతలు, గర్భిణులు ఆహారం తీసుకోవడం వలన మధుమేహం, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రకృతి సహజ సిద్ధమైన చిరుధాన్యాలు ఆకుకూరలు, కూరగాయలు, పండు తీసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మీనా, జి చిన్నమ్మాయి, ఝాన్సీ, అరుణ, ఏఎన్ఎం రాజేశ్వరి, ఎమ్మెల్యే హెచ్ పి మనీషా, ఆశ వర్కర్ ప్రమీల, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఏఎంసి ఛైర్మన్ సయ్యద్ ఇమాంసా ఆధ్వర్యంలో విశ్వనాధపురంలో అంబరాన్నంటిన సీఎం జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం సాయంత్రం స్థానిక విశ్వనాధపురంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్న తమ ప్రియతమ నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఏఎంసి ఛైర్మన్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమం టిడిపి శ్రేణుల ఉత్సాహంతో కళకళలాడింది. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఏఎంసీ ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్‌రెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం భాష, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, బిట్స్ కళాశాల కరస్పాండెంట్ బెల్లంకొండ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





## రెవెన్యూ క్లీనిక్‌కు అర్జీ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 20)
మండలంలోని వివిధ సమస్యల పరిష్కారంకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలకు అర్థవంతమైన పరిష్కారం చూపుతున్నట్లు మండల తహాశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ లో సర్వే నిమిత్తం ఓ అర్జీ వచ్చినట్లు తహాశీల్దార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పూర్ణచంద్రరావు, లక్ష్మీ కుమారి, రాజశేఖర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా సేవ భగవంతుడు మనిషికి కల్పించిన అద్భుతమైన అవకాశం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)
స్వచ్ఛందంగా సేవ చేయటం అనేది భగవంతుడు మనిషికి కల్పించిన ఒక అద్భుతమైన అవకాశం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. సోమవారం ఒంగోలు శివారు ప్రాంతంలోని తుఫాన్ నగర్‌లో అమ్మ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవం సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ నిర్దేశించిన షెడ్యూల్ కులాల వారికి గల ప్రత్యేకమైన హక్కులను వివరిస్తూ వారికి రాజ్యాంగంలో రూపొందించిన హక్కులను, వారికి న్యాయ సేవాధికార సంస్థలు అందించే న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అమ్మ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు, న్యాయ సేవ సహాయకులు పాటిబండ్ల సతీష్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ముఖ్యంగా వయో వృద్ధులకు ఆశ్రయం కల్పించడం సమాజంలో వెనుకబడుతనాన్ని గురవుతున్న వర్గాలకు వైద్య సహాయం అందించడం ప్రకృతి విపత్తులకు గురైన వారికి వైద్య సదుపాయం భోజన సదుపాయం లాంటి ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ సౌజన్య, సభ్యులు నిహారిక, మిస్ డెంటిస్ట్ వైద్యురాలు సుస్మిత సింగ్, న్యాయవాది దేవ కుమారి పాల్గొన్నారు.

## 27వ డివిజన్‌లో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)
ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా 27వ డివిజన్ అధ్యక్షుడు తూము రాజేష్ ఆధ్వర్యంలో 27వ డివిజన్ పరిధిలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ నందు విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ 20 నుంచి విద్యార్థులకు స్వీట్ లు పంపిణీ చేసి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీవిశ్వేశ్వరస్వామి గుడి చైర్మన్ తూము సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జీ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, నగర బీ సీ సెల్ అధ్యక్షుడు దొడ్డ చంద్రశేఖర్, కన్వనర్ పొట్టేలు సుబ్రహ్మణ్యం జమీల్ అహ్మద ,బూతు కన్వేనర్ లక్ష్మణ్, ఆంజనేయులు పెండ్యుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

## జిల్లా వ్యాప్తంగా అన్నదానాలు, కేక్ కటింగ్‌లు, రక్తదానాలు చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో నాయకులు, కార్యకర్తలు కేకులు కట్ చేసి, చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**ఒంగోలులో....**

జిల్లా కేంద్రమైన ఒంగోలులో టిడిపి జిల్లా కార్యాలయంలో చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, జిల్లా ప్రజలకు, కార్యకర్తలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ తనకు ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్ష పదవి ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు చంద్రబాబు నాయుడు నూరేళ్లపాటు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజాసేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ చిన్న పేద రైతు కుటుంబంలో పుట్టిన చంద్రబాబు నాయుడు అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశారని గుర్తు చేశారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయినప్పటికీ ఏనాడు పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యులతో గడపలేదని, ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధి గురించి, తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా బాగుండాలని లక్ష్యంతో పని చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని తన రాజకీయ ప్రస్థానాన్ని ముందుకు సాగించారన్నారు. తెలుగు ప్రజలకు మంచి భవిష్యత్తు అందించాలని ఉద్దేశంతో ముందు చూపుతో సాఫ్ట్వేర్ రంగాన్ని హైదరాబాద్కు తెచ్చి నేడు తెలుగు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఎంత ఉన్నత స్థాయిలో ఫోన్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఆయన మార్గంలోనే ఆయన కుమారుడు నారా లోకేష్ కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, ప్రజలు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌లో సీఎం జన్మదిన వేడుకలు

### పేదలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య




**(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 20)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా పట్టణంలోని అన్నక్యాంటీన్‌లో సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని పేదలతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమం ప్రారంభంలో అన్నక్యాంటీన్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మాలకొండయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షుతో పాటు రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు విచ్చేసిన ప్రజలకు ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించడం విశేషం. పేదలతో కలిసి సాధారణంగా కూర్చొని భోజనం చేసిన మాలకొండయ్య, వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అన్నక్యాంటీన్ ద్వారా తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందించడం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పేదలు, కూలీలు, దినసరి కార్మికులు ఎంతో లాభపడుతున్నారని తెలిపారు. అనంతరం క్యాంటీన్‌కు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే, వారి సమస్యలు, అవసరాలు తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్‌లో బ్లడ్ డొనేషన్ కార్యక్రమం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 20)**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవనం నందు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో ఒంగోలు ఐటిడిపి నాయకులు బ్లడ్ డొనేషన్ చేసే డోనార్ సభ్యుల పేర్లు నమోదు చేసుకొని, బ్లడ్ డొనేషన్ చేసిన వారికి నవ్య బ్లడ్ బ్యాంక్ తరపున బ్లడ్ డోనార్ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు, ఒంగోలు నగర ఐటిడిపి అధ్యక్షులు భార్గవ్ సాయి, కొత్తపట్నం మండల ఐటిడిపి అధ్యక్షులు మల్లిఖార్జున, ఐటిడిపి నాయకులు జగదీష్, సిద్ధిక్ బాలు, సురేంద్ర, మోసెస్, ప్రణీత్, జిన్ని దివాకర్, శివ కృష్ణ, పలువురు ఐటిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 20)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తర్లుపాడు మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద టిడిపి ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఈ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని కూటమి నేతలు కార్యకర్తలు కేక్ కట్ చేశారు. అనంతరం బాణసంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. చంద్రబాబు నాయుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమికి నాయకులు షేక్ ఖాసీంవలి, గంజరపల్లి మహేష్, షేక్ అఫ్రోజ్, వనం మహబూబ్ బాషా, షేక్ బాషా, పఠాన్ కరీముల్లా, గద్ద వెంకటేష్, షేక్ శిలార్ష, పాల్గొన్నారు.

## ఘణంగా చంద్రన్న పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 20)**

డైనమిక్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని చిన్నగంజాం గ్రామంలోని మహాలక్ష్మి అమ్మవారి కాలనీ నందు పర్చూరు తెదేపా ఎస్సీ మహిళ ప్రధాన కార్యదర్శి చేవూరిరవణమ్మ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భారీ కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీ పెద్దలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో విజ్ఞాన విందు చెన్నారెడ్డిపల్లి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 20)**

ఏప్రిల్ 24 నుండి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు తమ సమయాన్ని విజ్ఞానదాయకంగా గడిపేలా చెన్నారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎండలు విపరీతంగా ఉన్నందున విద్యార్థులు బయట తిరగకుండా, ఇంటి వద్దే ఉండి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకునేలా దాదాపు 200 గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు.

**జ్ఞానాన్ని పెంచే 'వి లవ్ రీడింగ్' :**

పాఠశాలలో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న 'వి లవ్ రీడింగ్' పీరియడ్ ద్వారా విద్యార్థులకు పుస్తక పఠనంపై ఇప్పటికే అవగాహన కల్పించారు. దీనిని సెలవుల్లోనూ కొనసాగించేలా 6, 7 తరగతుల విద్యార్థులకు తలో రెండు, 8, 9 తరగతుల విద్యార్థులకు తలో మూడు పుస్తకాల చొప్పున పంపిణీ చేశారు. ఇందులో సైన్స్, నీతి కథలు, మరియు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన వైవిధ్యమైన పుస్తకాలు ఉన్నాయి. విద్యార్థులు తాము చదివిన పుస్తకాలను ఒకరికొకరు మార్చుకుని మరిన్ని విషయాలు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

**ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయులు :**

ఫిజిక్స్ ఉపాధ్యాయులు మరియు గ్రంథాలయ బాధ్యులు ఓవి రవిశేఖర్‌రెడ్డి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహిస్తూ, విద్యార్థుల్లో పఠనాసక్తిని నిరంతరం ప్రోత్సహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం బాలరాజు స్వయంగా పుస్తకాలు చదువుతూ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. సెలవుల్లో పుస్తకాలు విద్యార్థులకు మంచి నేస్తాలని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కనిగిరి నుంచి తిరుపతికి ప్రతిరోజూ ఎక్స్‌ప్రెస్ బస్సు

# కనిగిరి ప్రాంత ప్రజలకు, భక్తులకు సంతోషకరమైన వార్త





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 20)**

కనిగిరి ఆర్‌టిసి డిపో ఆధ్వర్యంలో కనిగిరి నుంచి పామూరు నెల్లూరు మీదుగా తిరుపతి వరకు ప్రతిరోజూ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. ఈ బస్సు ప్రతిరోజూ సాయంత్రం 4:30 గంటలకు కనిగిరి బస్టాండ్ నుండి బయలుదేరి 05.15 గంటలకు పామూరు నెల్లూరు మీదుగా మరుసటి రోజు రాత్రి 12.30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, తిరుపతి నుండి ఉదయం 4:30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 02:30 గంటలకు కనిగిరి చేరుతుంది.ఈ సౌకర్యం ద్వారా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. కనిగిరి, పామూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి డిపో మేనేజర్ కోరారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ ఏవి రవి శంకర్





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 20)**
మండల కేంద్రమైన ఉలవపాడులో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో నూతనంగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ ఏవి రవిశంకర్‌ను ఆహ్వానించి ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేయించి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఏప్రిల్ 20)**
బడిపిలుస్తోంది, విద్యా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని తుమ్మల చెరువు జనరల్ పాఠశాల ఆధ్వర్యంలో తుమ్మలచెరువు గ్రామంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ జరిగింది. విద్యార్థులతో కలసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రమణయ్య, గోసు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సునీత, అరుణకుమారి, హిదయతుల్లాఖాన్ హాజరయ్యారు. గ్రామంలో ప్రతి తల్లి, తండ్రి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించు కోవాలని తెలిపారు.

## సింగమనేనిపల్లెలో విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, ఏప్రిల్ 20)**
మండలంలోని సింగమనేనిపల్లి గ్రామంలో కార్యకర్త బాశం దినేష్ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దినేష్ విగ్రహాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం ఆవిష్కరించారు. దినేష్ చిన్న వయసులోనే, రోడ్డు ప్రమాదంలో చనిపోవడం బాధాకరమని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో చురుగ్గా ఉంటూ, అన్ని కార్యక్రమాల్లో ముందుండేవాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ టిడిపి అధ్యక్షుడు బత్తిన మహేష్, మాజీ సర్పంచ్ అత్తోట వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు మల్లికార్జున చిడిపోతు మల్లికార్జున, అత్తోట విజయసారథి, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు వివోఏలకు స్మార్ట్ ఫోన్లు, చీరలు అందజేత







**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 20)**
మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం వివోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింబోతుల సత్యనారాయణ తో పాటు మండలంలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొని పుట్టినరోజు కేక్ ను కట్ చేసి అధికారులు వివోఏలకు పంచిపెట్టారు. అనంతరం ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా వివోఏలకు స్మార్ట్ ఫోన్ లతోపాటు ఖరీదైన చీరలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ మహిళ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేస్తున్నాడని అన్నారు. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని వారు తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాడని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాజ్యలక్ష్మి, ఎమ్మార్వో జీవి సుబ్బారెడ్డి, ఏపిఎం మాణిక్యాలరావు, సీసీలు సాంబయ్య, బ్రహ్మయ్య, శ్రీనివాస రావు, శేషగిరి, వివో ఏలు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలు









**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు పట్టణంలో సోమవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా టిడిపి శ్రేణులు, అభిమానులు, పార్టీ నాయకులు తమ అభిమాన నాయకుడికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా, ముందుగా టిడిపి నాయకులు తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఆశయాల బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, మండల, పట్టణ స్థాయి టిడిపి నాయకులు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సామాజిక బాధ్యతతో కూడిన సేవా కార్యక్రమాలను టిడిపి నాయకులు చేపట్టారు. వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు, నిరాశ్రయులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అద్యక్షులు ముల్లా ఖుద్దూస్, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల, పట్టణ స్థాయి టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి నియమాలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)**
వాహన దారులు రహదారి నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, అటువంటి వారి పై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలో ఆయన వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ వాహనదారులు రహదారి నియమాలు సక్రమంగా పాటిస్తూ, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలకు, ఆటోలకు విచ్చలవిడిగా అమర్చిన ఎల్ఈడి బల్బులను ఆయన సిబ్బంది చేత తొలగించారు. ఎల్ఈడి లైట్ల వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంటుందన్నారు. కావున వాహనదారులు తమ వాహనాలకు ఎల్ఈడి లైట్లు అమర్చుకోవద్దని ఎస్ఐ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలి ఆలయాలకు భద్రత పెంపు సీసీ కెమెరాల ఏర్పాటు

### విలువైన వస్తువుల భద్రతపై ఎస్ఐ నిఘా





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 20)**
పొదిలి పరిసర ప్రాంతాల్లోని ఆలయాల భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఎస్ఐ రాజేష్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేవాలయాల్లో చోరీలను అరికట్టడానికి, దేవతా విగ్రహాల ఆభరణాలు, విలువైన ఆస్తులను సురక్షితంగా కాపాడేందుకు ప్రత్యేక భద్రతా మార్గదర్శకాలను అమలు చేయాలని ఆలయ కమిటీలకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ ప్రాంగణాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, వ్యూహాత్మక ప్రాంతాల్లో హై-డెఫినిషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా గర్భాలయం, హుండీలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా గదుల వద్ద కెమెరాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కెమెరాల రికార్డింగ్ కనీసం 90 రోజుల పాటు నిల్వ ఉండేలా సామర్థ్యం ఉండాలని, రాత్రి సమయంలో కూడా స్పష్టమైన దృశ్యాలు కనిపించేలా ఉండాలని సూచించారు. ఆలయాల్లోని నగదు, బంగారం, వెండి వంటి విలువైన ఆస్తులను భద్రపరచడంలో అత్యంత పారదర్శకత ఉండాలని అధికారులు ఆదేశించారు. విలువైన వస్తువులు ఉన్న లాకర్లను ఇద్దరు బాధ్యతాయుతమైన అధికారులు సమక్షంలో మాత్రమే తెరవాలని డ్యూయల్ కస్టడీ నిబంధనను అమలు చేయనున్నారు. ఆలయంలోని ప్రతీ వస్తువును ఫోటో తీసి, కచ్చితమైన ఇన్వెంటరీ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. క్రమం తప్పకుండా ఆస్తుల భౌతిక తనిఖీ జరపాలని కమిటీలను ఆదేశించారు. ఈ నిబంధనల అమలు ద్వారా భక్తుల నమ్మకాన్ని కాపాడడమే కాకుండా ఆలయ సంపదకు రక్షణ కల్పించడం తమ ప్రాధాన్యమని ఎస్ఐ సూరెడ్డి రాజేష్ స్పష్టం చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com